

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 24, డిసెంబర్ 2023 16 పేజీలు


## సేంద్రియ వ్యవసాయ రైతులుగా పేరొందాలి



16లో...

### జిల్లా కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, ప్రభాతవార్త**

ఆరుగాలం కష్టించే రైతులు ఆర్థికంగా బలోపెతం అయ్యేందుకు దీర్ఘకాలిక ప్రయోజ నాలను దృష్టిలో పెట్టుకొని భూసారాన్ని పరిక్షించే సేంద్రియ వ్యవసాయ రైతులగా పెరొందాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. శనివారం జిల్లకేంద్రంలోని బాలాజీ గార్డెన్‌లో రైతు సహాయ వేధిక ఆధ్వర్యంలో నిర్వ హించిన రైతు దినోత్స వంలో ఆయన మాట్లాడుతూ రైతులు దీర్ఘకాలిక

# జిల్లాలో కరోనా... కలకలం

వివరాలు 2 లో..





**మాస్క్‌లు మస్ట్**

**వరంగల్ ఎంజీఎంలో రెండు కేసులు**

**ఆస్పత్రుల్లో అందుబాటులో బెడ్లు, వెంటిలేటర్లు**

**అప్రమత్తమైన వైద్య ఆరోగ్య శాఖ**

**కరోనా ఛాయలు ప్రజలను వణికిస్తున్నాయి. గతంలో ఎంతో మందిని పొట్టనుపెట్టుకున్న ఈ మహమ్మారి మళ్లీ నెమ్మదిగా చాపకింద నీరూలా వ్యాపిస్తోంది. వరంగల్ జిల్లాలో రెండు పాజిటివ్ కేసులు నమోదు కావాడంతో జిల్లా ప్రజలు ఉలిక్కి పడ్డారు. దీంతో నిన్నటి వరకు అడ్డుఅదుపు లేకుండా తిరిగినోళ్ల కాళ్లకు బ్రెకులు పడ్డాయి. మన జాగ్రత్తలో మనం ఉండాలని ఆరోగ్యశాఖ హెచ్చ రిస్తుంది. మాస్క్‌లు మస్టుగా ఉపయోగించాలని సూచిస్తుంది.**

**ప్రభాతవార్త ప్రతినిధి,వరంగల్ :**

దేశాన్ని గడగడలాడిస్తున్న కరోనా కొత్త వేరియంట్ జేఎన్–1 వరంగల్‌లోకి ప్రవేశించింది. జిల్లా రెండు కరోనా కేసులు నమోదైయయ్యాయని స్వయంగా ఎంజీఎం సూపరింటెండెంట్ వి.చంద్రశేఖర్ శుక్రవారం విలేకరులో సమావేశంలో తెలపడంలో ఒక్క సారి జిల్లా ప్రజలు ఉలిక్కిపడ్డారు. భూపాలపల్లికి చెందిన ఇద్దరికి పాజిటివ్ వచ్చినట్టు ఆయన వెల్లడించారు. దీంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అలర్ట్ అయింది. కరోనా వేరియంట్ వల్ల పెద్దగా ప్రాణహాని జరిగే అవకాశం లేదని వారు సూచిస్తున్నారు.

**వాతావరణ మార్పులే కారణం...** దేశవ్యాప్తంగా వాతావరణంలో వచ్చిన మార్పుల కారణాంగా ఈ వైరస్ వ్యాప్తికి అనుకూలంగా మరిందని వైద్యశాఖ అధికారులు తెలుపుతున్నారు. అలాగే పండుగల సీజన్‌తో పాటు చలికాలం నేపథ్యంలో వైరస్ వ్యాప్తికి అనుకూలంగా ఉందని అంటున్నారు. దేశ వ్యాప్తంగా కేసులు పెరుగుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. కోవిడ్ టెస్టులు పెంచాలని సూచిండంతో పాటు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంది.

**అయ్యప్పలు జాగ్రత్త..**

కేరళలోనూ కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులు అప్రమత్తంగా ఉండాలని వైద్య అధికారులు సూచిస్తున్నారు.తప్పని సరిగా మస్క్‌లు ధరించి కొవడ్ మార్గదర్శకులు పాటించాలని పేర్కొన్నారు. శ్వాస సంబందిత ఇబ్బందులు ఉంటే వెంటనే స్థానిక డాక్టర్లను సంప్రదించాలన్నారు.

**ముందు చూపు..**

జిల్లాలో కరోనా విస్తరిస్తున్న క్రమంలో ఇప్పటికే విద్యాశాఖ అప్రమత్తమైంది. చాలా పాఠశాలల్లో తగు జాగ్రతలు పాటి స్తున్నారు, విద్యార్థులు మాస్క్‌లు మస్టుగా పాటించాలని ఆదే శించారు. సోషల్ డిస్టెన్స్‌తో పాటు శానిటైజర్ ఉపయోగించాలని సూచించారు. ముందు జాగ్రత్తతోనే కరోనాను నియత్రించవచ్చునని తెలుపుతున్నారు.

**ఎంజీఎం అన్ని ఏర్పాట్లు..**

కరోనా సోకిన వ్యక్తులకు అవసరమైన వైద్యసేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తెలిపారు. ఎంజీఎంలో ప్రస్తుతం 50 పడకలతో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశామన్నారు. వీటితో పాటు 70 వెంటిలేటర్లు,10వేల సర్జికల్ మాస్కులు,5వేల ఎన్5 మాస్కులు, శానిటైజర్ తదితర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఎంజీఎంలో ర్యాపిడ్ టెస్టులు చేస్తున్నామని పేక్కొన్నారు. ప్రస్తుతం వ్యాపిస్తున్న కరోనా వేరియంట్‌తో పెద్దగా ప్రాణహానీ జరిగే అవకాశంలో లేదన్నారు, వాతవరణ మార్పుల మూలంగా వచ్చే జలుబుతో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తప్పనిసరిగా మాస్క్‌లు, సామాజిక దూరం పాటించాలని సూచించారు.

# భూసంస్కరణతో దేశ.... అభివృద్ధికి నాంది

16 పేజీలో...



■ రామాయంపేట హైవే రోడ్డుకు పివీ పేరుకు కృషి

■ రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**భీమదేవరపల్లి ప్రభాతవార్త:**

పీవీ భూసంస్కరణతోనే దేశ అభివృద్ధికి నాంది జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం పివి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన 19వ వర్ధంతి వేడుకలకు ముఖ్యఅతిధులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, జడ్పి చైర్మన్ సుధీర్, మాజ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సిపిఐ నాయకులు చాడ వెంకటరెడ్డి హాజరై విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. బహుభాసా కోవిదులు పివీ గ్రామస్థాయి నుంచి రాజకీయంగా స్వయంకృషితో ఎదిగి దేశ రాజకీయాల్లో కీలకపాత్ర వహించి భూ సంస్కరణ ప్రవేశపెట్టి పేదలకు భూములను పంచి దేశ అభివృద్ధికి

# కేయూలో.... ర్యాగింగుకు పాల్పడిన 83 మంది విద్యార్థుల సస్పెండ్




౯ పేజీలో...



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉమెన్స్ హాస్టల్‌లో ర్యాగింగ్ జరి గిందంటూ వార్తాపత్రికల్లో వార్తలు వచ్చాయి. విశ్వ విద్యాలయం లోని కామర్స్, జంతుశాస్త్రసం విభాగాల్లోని సీనియర్ విద్యార్థినిలు మొదటగా కాలేజీలో పరిచయ కార్యక్రమం జరిగింది. హాస్టల్‌కు వచ్చిన తరువాత మళ్లీ జూనియర్ విద్యార్థినిలను పరిచయ కార్యక్రమం పేరుతో ర్యాగింగ్ చేయడానికి ప్రయత్నం చేసినట్లు కొంతమంది విద్యార్థినిలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై వెనువెంటనే యూనివర్శిటీ కాలేజీ ప్రిన్సిపాల్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్, అకాడమిక్ ఆడిట్ డీన్, హాస్టల్ డైరెక్టర్ అడిషనల్ హా స్టల్ డైరెక్టర్‌లతో కూడిన అంటీ ర్యాగింగ్ మానిటరింగ్ కమిటీ ప్రాథమిక విచారణ జరిపి రిజిస్ట్రార్‌కు నివేదిక అందచేసింది. ఈ నేపథ్యంలో క్రమశిక్షణ అదుపు తప్పకుండా నివారణ చర్యల్లో

# జిల్లాలో కరోనా కలకలం

కరోనా ఛాయలు ప్రజలను వణికిస్తున్నాయి. గతంలో ఎంతో మందిని పొట్టనుపెట్టుకున్న ఈ మహమ్మారి మళ్లీ నెమ్మదిగా చాపకింద నీరూలా వ్యాపిస్తోంది. వరంగల్ జిల్లాలో రెండు పాజిటివ్ కేసులు నమోదు కావాడంతో జిల్లా ప్రజలు ఉలిక్కిపడ్డారు. దీంతో నిన్నటి వరకు అడ్డుఅదుపు లేకుండా తిరిగినోళ్ల కాళ్లకు బ్రెకులు పడ్డాయి. మన జాగ్రత్తలో మనం ఉండాలని ఆరోగ్యశాఖ హెచ్చ రిస్తుంది. మాస్కులు మస్టుగా ఉపయో గించాలని సూచిస్తుంది.



మొదటి పేజి తరువాయి :

ఎంజీఎం అన్ని ఏర్పాట్లు..

కరోనా సోకిన వ్యక్తులకు అవసరమైన వైద్యసేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తెలిపారు. ఎంజీఎంలో ప్రస్తుతం 50 పడకలతో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశామన్నారు. వీటితో పాటు 70 వెంటిలేటర్లు, 10వేల సర్జికల్ మాస్కులు, 5వేల ఎన్5 మాస్కులు, శానిటైజర్ తదితర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఎంజీఎంలో ర్యాపిడ్ టెస్టులు చేస్తు న్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం వ్యాపిస్తున్న కరోనా వేరియంట్‌తో పెద్దగా ప్రాణహానీ జరిగే అవకాశంలో లేదన్నారు, వాతవరణ మార్పుల మూలంగా వచ్చే జలుబుతో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తప్పని సరిగా మాస్కులు, సామాజిక దూరం పాటించాలని సూచించారు.

# ఉపాధి కల్పనకు సమైక్యలు కృషి చేయాలి

### సెర్ప్ కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ గోలి కొమురయ్య

ఐనవోలు,(వర్ధన్న పేట)ప్రభాతవార్త

సెర్ప్ ద్వారా నిర్వహించబడుతున్న సమైక్యల ప్రతినిధులు పేద మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించి జీవనోపాదులు పెంపొందించుటకు కృషి చేయాలని సెర్ప్ డిఆర్డిఎ కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ గోలి కొమురయ్య సమైక్యల బాధ్యులను కోరారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద ఉప్పరపల్లి గ్రామాల్లో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న నెలసరి సమీక్ష సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. పేద మహిళలను ఆర్దికంగా సామాజికంగా అభివృద్ది పరిచి ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థను ఏర్పాటు చేసి గ్రామ, మండల సమైక్యల ద్వారా మల్టీ సేవలను అందించడం జరుగు తుందన్నారు. సమైక్యల ప్రతినిధులు బాధ్యతలను నిర్లక్ష్యం చేయకుండా సమర్దవంతంగా నిర్వహించి తాము ఏర్పాటు చేసుకున్న వివో సహాయకుల సమన్వయ సహ కారంతో సభ్య సంఘాలన్ని ఏ గ్రేడ్‌లో ఉండే విధంగా పని చేయా లని తెలిపారు. పాలక ప్రభుత్వాలు పేద మహిళల ఆర్దిక అభివృద్ది కోసం



ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా పీఎంఎఫ్‌ఈ, పిఎంఈజిపి పథకాలను ప్రవేశపెట్టి బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి సిఐఎఫ్ ద్వారా రాయితీ రుణాలు అందించడమే కాకుండా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, వ్యవసాయ పరికరాల కేంద్రాలను ఏర్పాటు చేసి వివిధ రకాల సేవలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సదవకాశాలను పేద మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్దికంగా బలోపేతం కావాలని కోరారు. ఈ సమావేశంలో ఉప్పరపల్లి గ్రామక్య సంఘాల ప్రతినిధులు అనిత, భవాని, సునీత, కొమరమ్మ, లక్ష్మి, ఇల్లంద గ్రామైక్య సంఘాల ప్రతినిధులు ఎండి భాను, తుళ్ల శ్రావణి, స్వప్న, నజీమా, స్వప్న, వివోఏలు రోజా, మమత, కత్తి స్రవంతి, పద్మ శోభ, రమ్య, రమా, ఆయా గ్రామైక్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ జయంతి

ఐనవోలు,డిసెంబర్23,ప్రభాతవార్త



మండల కేంద్రంలో తెలుగుతల్లి సెంటర్ వద్ద శనివారం మాజీ ప్రధాన మంత్రి చౌదరి చరణ సింగ్ జయంతి సందర్భంగా సామాజిక కార్యకర్త రాజారపు రాజ్‌కుమార్ ఆయన చి త్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. మాజీ ప్రధాని చౌదరి జన్మదిన రోజును జాతీయ రైతు దినోత్స వంగా జరుపుకుంటున్న రైతులను శాలువాతో సత్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. మాజీ ప్రధాని చౌదరి చరణ సింగ్ కిసాన్ దివాస్, వ్యవసాయ రంగానికి విశేష సేవలు అందించి రైతుపక్ష పాతిగా పేరు గాంచాడని కొనియాడారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అమరవాది రవి, గూడ అగారెడ్డి, అమరవాది శివ, నాగరాజు, కుమార్, సుధాకర్, రవి, కిరణ్, నరేష్, రమేష్, రాజు, చంటి తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం ఎస్ఐగా వంశీధర్

కేసముద్రం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

కేసముద్రం ఎస్ఐగా వంశీధర్ శనివారం భాధ్యతలు చేపట్టారు. గూడూరులో గత సంవత్సరం కాలంగా పిఎస్ఐగా విధులు నిర్వ హించిన వంశీధర్‌ను కేసముద్రం రెగ్యులర్ ఎస్ఐగా బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసారు. ఈమేరకు శనివారం కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో ఆయన విధుల్లో చేరి భాధ్యతలు చేపట్టారు. అక్కడ పని చేస్తున్న ఎస్ఐ తిరుపతి నూతన ఎస్ఐకి భాధ్యతలు అప్పగించారు.



# ఆడపిల్లలు సమాజానికి మణిహారం...ఆడపిల్లలను కాపాడుదాం..

-బేటి బచావో- బేటి పడావోపై గుడిపల్లి పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు

-ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ మంజుల

పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త:



ఆడపిల్లలు సమాజానికి మణిహారం లాంటి వారు, ఆడపిల్లలను, మహిళలను సంరక్షణ చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నదని గుడిపల్లి సెక్టారు సూపర్ వైజర్ కె.మంజుల అన్నారు, శనివారం నాడు గుడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు బేటి బచావో- బేటి పడావోపై అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బాల్యవివాహం వలన కలిగే సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారి కె.మంజుల మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ కోరకు ఉన్న చట్టాలు, హక్కులపైన వారికి అవగాహణ కల్పించారు. మహిళలు అన్నిరంగాల్లో పోటీ పడటంతో పాటు ముందంజలో ఉండాలని అన్నారు. గ్రామాలలోని తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనంలో పెళ్లిళ్ల చేయడం వలన వచ్చే అనార్ధాలు గురించి తెలియ చేయాలని ఆమె తెలిపారు, యుక్త వయస్సు వచ్చిన తరువాతే బాలికలకు పెళ్లిళ్ల చేయాలన్నారు. మహిళలు అన్ని రంగాలల్లో ముందుండాలని విద్యార్థులకు సూచించారు, అమ్మాయిలు, అబ్బాయిల కంటే దేనిలో తక్కువ కాదని ఇద్దరు సమానం అని గ్రామలలోని తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు ప్రభుదాసు, సిరాజ్‌హుస్సేన్, వెంకటయ్య, పద్మ, జయంతి, అలివేలు పాల్గొనా న్నరు.

# రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శిని కలిసిన అడిషనల్ డైరెక్టర్

ప్రభాత వార్త ప్రతినిధి,వరంగల్



ఇటీవల హైదరాబాద్‌లో రాష్ట్ర పురపాలక శాఖ నూతన ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన దాన కిశోర్, అలాగే రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకురాలిగా నియమితులైన ఐఎఎస్ అధికారిణి హరిచందనను జిడబ్ల్యుఎంసి అడిషనల్ డైరెక్టర్ వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వరంగల్ నగరాభివృద్ధి, టౌన్ ప్లానింగ్ వంటి అనేక అంశాలపై వారు చర్చించారు.

# మంత్రిని కలిసిన ప్రభుత్వ జిటిఏ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ

### వరంగల్ జిల్లా అధ్యక్షులు తాల్లపెల్లి ప్రకాష్ గౌడ్

ప్రభాత వార్త ప్రతినిధి,వరంగల్



రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా వరంగల్ నగరానికి విచ్చేసిన మంత్రి వర్యులు కొండా సురేఖను ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షులు పోరెడ్డి బుచ్చిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాల్లపెల్లి ప్రకాష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు జిటిఏ ప్రధాన కార్యదర్శి పబ్బోజు వీరాచారి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు గుజ్జ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి అనిశెట్టి పరమేశ్వర్, సహాధ్యక్షులు వల్లపురెడ్డి నరేందర్ రెడ్డి, బిళ్ల కోటేశ్వర్, వెంకటేష్, కిరణ్‌లు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి, ప్రకాశ్‌గౌడ్‌లు ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని మంత్రిని విన్నవించారు. జిటిఏ సంఘానికి గుర్తింపు కల్పించాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పోలీసు కమిషనర్

ప్రభాత వార్త ప్రతినిధి,వరంగల్



మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ శని వారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు.

# క్రైస్తవులకు బట్టల పంపిణీ

ఐనవోలు,డిసెంబర్23,ప్రభాతవార్త

మండలంలోని పున్నేలు గ్రామంలో గల మిషన్ ఇండియా కా ్యంప్‌లో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న దుస్తువుల పంపిణీపాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార క్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు హాజరై క్రైస్తవ సోదర సోదరీమణులకు దుస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జడీ ్ప కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ, సర్పంచ్ కత్తి దేవేందర్, తహశీల్దార్ విక్రమ్‌కుమార్, రెవెన్యూ ఇనె ్స్పక్టర్ మల్లయ్య, జిల్లా, మండల నాయకులు పోలేపల్లి బుచ్చిరెడి ్డ, బొమ్మినేని రాకేష్‌రెడ్డి, మార్నేని వెంకటేశ్వర్‌రావు, సమ్మెట మహేందర్‌గౌడ్, బొల్లెపల్లి మధుగౌడ్, యాకర సాంబయ్య, రహీమ్‌పాషా, ఏలీషా, పాస్టర్లు, ఫెలోషిప్ కమిటీ సభ్యులు



# క్రిస్మస్ కానుకలను పంపిణి చేసిన ఎమ్మెల్యే



ప్రభాతవార్త-సుబేదారి:

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని లష్కర్ సింగారం బెతేల్ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్టియన్ సోదరి సోదర మనులకు క్రిస్టమస్ గిఫ్టన ప్యాకెట్స్‌లను పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పంపిణి చేశారు. హను మకొండ 53వ డివిజన్ లష్కర్ సింగారంలోని బెతేల్ బాప్టిస్ట్ చర్చిలో ఈ రోజు వరంగల్ శాసన సభ్యులు నాయిని పండుగను పురస్క రించుకొని క్రిస్టియన్‌లకు బహుమతులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రిస్టమస్ సందర్భంగా పేదలకు క్రిస్మస్ కానుకలను పంపిణి చేశారన్నారు. అందులో భాగంగా లష్కర్ సింగారంలోని బెతేల్ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ కానుకలు పంపిణి చేయడం చాలా ఆనందక రంగా ఉందన్నారు. నేను ఎప్పుడు ఈ ఏరియాకి వచ్చిన, చర్చికి వచ్చిన ఇక్కడ ప్రజలు నన్ను చాలా ఆదరిం చారు. దేవుడి కృప వలన ప్రజలం దరు సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రతి ఒక్కరు ఎంతో పవిత్రంగా భావించే క్రిస్మస్ పం డుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని, ఆ యేసు క్రీస్తు దీవెనలు ఎల్లప్పుడు మనతో ఉండాలని మీ ఇంట ఆనందాలు నిండాలని కోరు కుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేద వారికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు.

# దేశానికి పీవీ విశిష్ట సేవలు

**- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను**



పరకాల, డిసెంబర్ 23, ప్రభాతవార్త

బహుభాషా కోవిధునిగా, ప్రధానిగా పీవీ నరసింహారావు దేశానికి విశిష్ట సేవలు అందించారని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మడికొండ శ్రీను తెలిపారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా శనివారం పరకాల పట్టణంలోని అమరదామంలో ఆయన బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ల ర్పించారు. అనంతరం మడికొండ శ్రీను మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం ఏర్పాటు కోసం సంస్కరణలకు శ్రీకారం చుట్టిన గొప్ప మార్గదర్శకుడు పీ.వీ నర్సింహారావు అని పేర్కొన్నారు. ప్రధానిగా ఎన్నో బృహత్ కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. ఆర్ధిక సంస్క రణలకు ఆయన తనదైన ముద్ర వేశారని తెలిపారు. పీవీ. గొప్ప రాజనీతిజ్ఞుడు, బహు బాషావేత్త, తెలంగాణ ముద్దుబిడ్డ తొలి దక్షణాది ప్రధాని కావడం గర్వించదగ్గ విషయ మని పేర్కొ న్నారు. నిరంతరం సంస్కరణశీలిగా భారతదేశ చరిత్రలో పీవీ.నరసింహారావు చిరస్థాయిగా నిలిచిపోతారని, ఆర్ధిక, విద్య, భూపరిపాలన తదితర రంగాలలో పీవీ.నరిసంహారావు ప్రవేశ పెట్టిన, అమలు చేసిన, సంస్కరణల ఫలితాన్ని నేడు భారతదేశం అనుభవిస్తున్నదని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు బండి రాణి, సదానందంగౌడ్, మార్క ఉమాదేవి, రఘుపతి గౌడ్, ఏకు రాజు, నాయ కులు బండి వెంకటేష్, ఎండీ. అల్తాఫ్, రత్న శైలేందర్, ఏరుకొండ అవినాష్‌గౌడ్, గుంటి రాజే ందర్, బొజ్జం సాయి, కటంగూరి విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి దూత యేసుక్రీస్తు

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**



పరకాల, డిసెంబర్ 23, ప్రభాతవార్త

యేసు క్రీస్తు బోధ నలు ప్రజలను సన్మా ర్గంలో నడిపి స్తాయని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో జరిగిన మినీ క్రిస్మస్ వేడు కల్లో ఆయన పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి ప్రభుత్వం తరుపున క్రిస్టియన్లకు కానుకలను పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవదూత యేసు క్రీస్తు ఆశీర్వాదంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరారు. అన్ని మతాలకు సమాన ప్రతిపత్తిని కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అన్ని మతాల వారి పండగలకు ప్రాధాన్యతనిస్తు సోదర భావంతో ఐక్య మత్యానికి ప్రతీకగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుకెళ్లున్నారని చెప్పా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, కాంగ్రెస్ నాయకులు ఇనగాల రమేష్, మడికొండ సంపత్, పెయింటర్, మడికొండ చెంగల్‌రావు, దావు పరమేశ్వర్, ఏకు రవికుమార్, ఉడుత సంపత్, బొచ్చు మోహన్, దొమ్మటి నాని, బొచ్చు, ఆనంత్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానులు పంపిణీ



నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త

క్రిస్మస్ వేడుకల సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవులకు దుస్తుల పంపిణి కార్యక్రమం నర్సంపేట తహసీల్దార్ ఎంపిడివోతో పాటు నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబ య్యగౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, వివిధ మండలాల తహసీల్దార్, ఎంపిడివోలు క్రిస్టియన్ల ఫెలోషిప్ సీవోసీ నాయకులు పాల్గొన్నారు.

## గీతాంజలి హైస్కూల్‌లో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు



నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త

రైతు దినోత్సవం సందర్భంగా గీతాంజలి డిజి స్కూల్‌లో విద్యార్థులతో రైతు ప్రాధాన్యత తెలుసుకునేలా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు కన్నులపండుగలా నిర్వహించారు. భారతదేశ 5వ ప్రధాని భారత దేశ రైతుల విజేతగా పేరొందిన చౌదరీ చరణ్ సింగ్ పుట్టిన రోజును పురస్క రించుకొని జాతీయ రైతు దినోత్సవం జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేములపల్లి సుబ్బారావు తెలిపారు. జనం రైతు బాధలను అర్థం చేసుకోనేసరికి భారతదేశం రైతు లేని దేశం అవుతుందేమోనని వాపోయారు. బతకటానికి మనం అనేక వృత్తులను చేపడుతాము. కానీ మనమందరం ఎన్నుకున్న వృత్తే రైతు అని విద్యార్థులకు అర్థం చేయించాలి. వ్యవసాయ భూ సంస్కరణలతో దేశ వ్యవసాయ రంగానికి మేలు చేసిన బాంధవుడు మాజీ ప్రధాని చౌదరీ చరణ్ సింగ్‌ని కొనియా డారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరలను అందించాలన్నారు. నేటి విద్యార్థులకు రైతుల గొప్పతనం తెలుపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సౌజన్య, ప్రవీణ్, ఇతర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు



పరకాల, డిసెంబర్ 23, ప్రభాతవార్త

క్రిస్మస్ వేడుకల సంరద్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం పరకాల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారుల ప్రదర్శన అలరింప చేశాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నాగరాజు మాట్లాడుతూ యేసు క్రీస్తు అందరివాడన్నారు. సమాజ శ్రేయస్సు కోసమే యేసుక్రీస్తు కృషి చేశాడని తెలిపారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అభినందించారు. లిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో అనుభవమైన ఉపాధ్యాయులచే విద్యార్థినీ విద్యార్థులకు విద్యాభోధన అందిస్తున్నామని తెలిపారు. ప్రతీ విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, గీత, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కేయులో ర్యాగింగ్‌కు పాల్పడిన 83మంది విద్యార్థులు సస్పెండ్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉమెన్ హాస్టల్‌లో ర్యాంగింగ్ జరిగింది అంటూ వార్త పత్రికల్లో వార్తలు వచ్చాయి. విశ్వవిద్యాలయంలోని కామర్స్, జంతు శాస్త్రం విభాగాల్లోని సీనియర్ విద్యార్థినిలు మొదటగా కాలేజీలో పరిచయ కార్యక్రమం జరిగింది. హాస్టల్‌కు వచ్చిన తర్వాతా మళ్లీ జూనియర్ విద్యార్థినీలను పరిచయం కార్యక్రమం పేరుతో ర్యాగింగ్ చేయటానికి ప్రయత్నం చేసినట్లు కొంత మంది విద్యార్థినీ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై వెనువెంటనే యూనివర్సటీ కాలేజి ప్రిన్సిపాల్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్, అకాడమిక్ ఆడిట్ డీన్, హాస్టల్ డైరెక్టర్, అడిషనల్ హాస్టల్ డైరెక్టర్‌లతో కూడి అంటీ ర్యాగింగ్ మానిటరింగ్ కమిటీ ప్రాథమిక విచారణ జరిపి రిజిస్టార్‌కు నివేదిక అందజేసింది. ఈ నేపథ్యంలో క్రమశిక్ష అదుపు తప్పకుండా నివారణ చర్యల్లో భాగంగా 83 మంది విద్యార్థినిలను వారం రోజుల పాటు మొదటి హెచ్చరికగా హాస్టల్ నుంచి సస్పెండ్ చేశారు. భవిష్యత్‌లో ఎవరైనా నిబంధనలు అక్రమించి ర్యాంగిగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రిజిస్టార్ ఆచార్య టి.శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహచారి, హాస్టల్ సంచాలకులు ఆచార్య వై.వెంకయ్య, డాక్టర్ సుచరితపాల్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పర్వతగిరిలో పంబాఆరట్టు

పర్వతగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

పర్వతగిరి గ్రామ మండల కేంద్రంలో నేడు పంబా ఆరట్టు నిర్వహించడం జరుగుతుందని అయ్యప్ప ఆలయకమిటీ చైర్మన్ ఒక ప్రకట ణలో పేర్కొన్నారు. పర్వతగిరి రామాలయం దగ్గర నుండి పెద్దచెరువు వరకు ఊరేగింపు నిర్వహంచారు. తదనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో జరుగును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని అయ్యప్ప ఆలయ కమిటీ స్వాములు కోరారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

పర్వతగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



ప్రజా సంక్షేమ పథకాలను సమా జంలో అట్టడుగు స్థాయికి తీసుకెళే ందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెడుతున్న పథకాలపై అవగాహన, ప్రజల భాగస్వామ్యం పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర అనే దేశవ్యాప్త కార్యక్రమాన్ని చేపడుతుందని దేశంలోని అన్ని జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల మీదుగా సాగుతున్న ఈ యాత్రలో భాగంగా శనివారం పర్వతగిరి మండలం ఏనుగల్‌గ్రామం, గ్రామంలోని పలు ప్రభుత్వ శాఖల ద్వారా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు చేరుకోవడానికి ఉపయోపగుతుందని, తద్వారా ప్రజలు నేరుగా పథకాలపై అవగాహన తెచ్చుకొని వాటి ద్వారా లబ్ధిపొందాలని, అలాగే అధికారులు కూడా ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినోద్‌కుమార్, బిజెపి గ్రామ నాయకులు, గుగులోతు రవి, సోమ విజేందర్, కుమార్, పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన జగ్గయ్యపేట పాఠశాల విద్యార్థిని

రేగొండ, డిసెంబర్ 23, (ప్రభాతవార్త)
జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ కప్పుకు జడ్పీహెచ్ఎస్ జగ్గయ్యపేట పాఠశాల విద్యార్థిని ఎంపికైంది. గోరుకొత్తపల్లి మండలం జగ్గయ్యపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఇంచర్ల నాగలక్ష్మి ఇటీవల హైద రాబాద్ కోటి విక్టరీ ప్లే గ్రౌండ్లో జరిగిన సాఫ్ట్బాల్ ఫెడరేషన్ కప్పులో గెలుపొందింది. ఈనెల 16వ తేదీ నుండి 21వరకు నిజామాబాద్ జిల్లా సుద్దపల్లి క్యాంపులో సాఫ్ట్బాల్ ఆటలో ఉత్తమ మైన ప్రతిభ కనబరిచింది. ఉత్తమ ప్రతిభ కనబ రిచిన నాగలక్ష్మిని జాతీయస్థాయి సాఫ్ట్బాల్ ఫెడ రేషన్ కప్పుకు ఎంపిక చేశారు. ఈనెల 25, 26, 27తేదీలలో మహారాష్ట్రలోని ఔరంగాబాద్లో జరగబోయే జాతీయ స్థాయి ఫెడరేషన్ కప్పులో పాల్గొంటుందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యా యులు బండి ప్రసాద్ తెలిపారు. జాతీయ స్థాయిలో పాల్గొనుటకు కృషి చేసిన సాఫ్ట్బాల్ అసోసియేషన్ సెక్రటరి వినయ్ కుమార్కు పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ స్థాయి సాఫ్ట్బాల్ ఫెడరేషన్ కప్పుకు ఎంపికైన నాగలక్ష్మిని పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఒంటేరు చంద్ర శేఖర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థిని నాగలక్ష్మి ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.



ఈసందర్భంగా ప్రధానో పాధ్యాయులు ఒంటే రు చంద్రశేఖర్ మాట్లాడు తూ.. నాగలక్ష్మి జయ శంకర్ భూపాలపల్లి జిల్లా నుండి సాఫ్ట్బాల్ ఫెడరేషన్ కప్పుకు ఎంపికైన తొలి క్రీడాకారిణి కావడం గర్వ కారణమని అన్నారు. ఉపా ధ్యాయినీ, ఉపా ధ్యా యులు గిరిధర్ కృష్ణ, రాజే oదర్, చక్రధర్, కుమార స్వామి, శ్రీధర్, దామో దర్, కోటి లింగం, కల్పనా కుమారి, శిరీష, రజిత పాల్గొన్నారు.




# మహిళా సాధికారతను పెంపొందించాలి

**-న్యాక్ డైరెక్టర్ అశోక్ కుమార్**

రేగొండ, డిసెంబర్ 23, (ప్రభాతవార్త)
గ్రామాల్లో మహిళల్లో సాధికారతను పెంపొంది oచుకోవాలని న్యాక్ డైరెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శనివారం వెంకటేశ్వర్లపల్లి, నారాయణ పూర్ గ్రామంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ, జాతీయ అకాడమి కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం సహకారంతో నిర్వహిస్తున్నటువంటి మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాక్ ఏడిఏ అశోక్ కుమార్ మాట్లాడుతూ..మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలుగు తీయడం కొరకై నైపుణ్యత శిక్షణ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ముందంజలో రాణించాలన్నారు. జాతీయ అకాడమీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో 90రోజుల శిక్షణ కార్యక్రమంతో పాటు నైపుణ్యత శిక్షణ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. కుట్టుమిషన్ శిక్షణ అందించి ప్రతిభవంతులుగా తీర్చిదిద్దడం కొరకై ఈన్యాక్ సంస్థ ఎల్లవేళలా తోడ్పడుతుందని అన్నారు. శిక్షణ ఉపాధ్యాయురాలు సబిత మాట్లాడుతూ..శిక్షణ నేర్చుకునే ప్రతి మహిళలు సమయపాలన అనుకూలంగా హాజరై టైలరి oగ్ను నేర్చుకోవాలన్నారు. ఈకార్యక్ర మంలో వెంకటేశ్వర్లపల్లి గ్రామ సర్పంచ్ చిగురుమామిడి



రజిత-రాజు, నారాయణపూర్ గ్రామ సర్పంచ్ గైకోటి సునీత-రవీందర్, ప్రజ్వల్ ఉత్పత్తిదారుల సంఘం రేగొండ పియు మేనేజర్ బత్తిని శ్రీనివాస్, అసోసియేట్ పియు మేనేజర్ అక్కల రమేష్, న్యాక్ ట్రైనర్ ఏ.రమేష్, రాజకుమారి, క్షేత్ర సిబ్బంది తోటకూరి సుజాత, లాంసాని రమాదేవి, గజ్జెల దీప. ఎండి చాంద్ పాషా, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మాంటిస్సోరిలో సెమీ క్రిస్మస్ వేడుకలు



కాటారం, డిసెంబర్ 23, (ప్రభాతవార్త)
కాటారం మండలంలోని మాంటిస్సోరి పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల డైరెక్టర్ కామిడి వెంకటరెడ్డి కేక్ కట్ చేసి పిల్లలలో కులమత బేధాలు ఆస్కార మివ్వకూడదని అన్నారు. అందరూ అన్ని పండుగలలో పాల్గొని మత సామరస్యాన్ని దేశ సమైక్యతను పెంపొందించాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు సునీష్ మాటా డుతూ..అన్ని మతాల పండుగలను అందరూ కలిసి జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వివేకానందలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు

కాటారం, డిసెంబర్ 23, (ప్రభాతవార్త)
కాటారం మండలకేంద్రంలోని వివేకానంద ఉన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకల ను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈసం దర్భంగా విద్యార్థినీ, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతోగానో అలరించి ఆకట్టుకున్నాయి. 'శాంతక్లజ్ - క్రిస్మస్ తాత 'య్యగా తూర్పాటి అనిల్ విద్యార్థులను ఎంత గానో ఉత్సాహపరచటంతో విద్యార్థుల కూరిం తలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది. ప్రధా నోపాధ్యాయురాలు వలుస వందన తమ సందేశంలో మొదటగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రపంచంలో డిసెంబర్ 25కు ప్రత్యేకత ఉందని క్రిస్మస్ను ప్రపంచ ప్రజలు ఆనందోత్సాహాలతో జరుకునే గొప్ప వేడుక - క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించటం, దేవుని పరిశుద్ధ మార్గంలో జీవించటం అని గ్రహించాలని ప్రపంచ ప్రజలంతా సహనంతో సోదర ప్రేమతో మెలగాలని అప్పుడే 'మానవాళి మనుగడ' ముందుకు సాగుతుందనీ, అందుకు అందరం కృషి చేయాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు మాట్లా



డుతూ..క్రీస్తు జననం - క్రీస్తు బోధనలు అంద రికీ అనుసరణీయమని, ప్రతి ఒక్కరూ శాంతి, సౌభాగ్యాలతో జీవిస్తూ ప్రపంచానికి ప్రేమను పంచుతూ జీవితాలను ఆనందమయం చేసుకో వాలని ఆకాంక్షించారు. తదుపరి క్రిస్మస్ వేడుక లలో భాగంగా విద్యార్థులు తరగతుల వారిగా 'కేక్'ను కట్ చేసి విద్యార్థులందరికీ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మెడికల్ అధికారి నివాస భవనానికి భూమి పూజ

**-తాడిచర్ల సబ్ సెంటర్-1 భవనం మంజూరు**

**-భూమి పూజ చేసిన ఎంపిపి మలహర్ రావు**

మల్హర్రావు, డిసెంబర్ 23, (ప్రభాతవార్త)



మండలకేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మెడికల్ ఆఫీసర్ నివాస భవనానికి, తాడిచర్ల సెంటర్-1 భవనానికి ఎంపిపి చింతలపల్లి మలహర్రావు చేతుల మీదుగా శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి మలహర్రావు మాట్లాడుతూ..మండల ప్రజలకు 24గంటల వైద్య సేవలు అందించే ఉద్దేశ్యంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించే మెడికల్ అధికారి నివాస భవనానికి ఆసుపత్రి ఆవరణలోనే నేషనల్ హెల్త్ స్కీం ద్వారా 15.75లక్షల వ్యయంతో నూతన భవనం నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అయిత కోమల-రాజిరెడ్డి, తాడిచర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, సింగిల్ విండో డైరెక్టర్ ఒన్న తిరుపతి రావు, మెడికల్ అధికారి డాక్టర్ రాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోడవటంచలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**-లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే**



రేగొండ, డిసెంబర్ 23, (ప్రభాతవార్త)
ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు శనివారం మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఘనంగా జరిగాయి. లక్ష్మీనరసింహ స్వామిని ఉత్తర ద్వారం గుండా తీసుకు వచ్చి పూలసేవపై గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు ఉత్తరం ద్వారా గుండా స్వామివారిని దర్శనం చేసుకున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం లపికారు. ఎమ్మెల్యే సత్యనారాయణ రావు స్వామివారి ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ మాదాడి అనిత-కరుణాకర్ రెడ్డి, ఆలయ కార్య నిర్వాహణాధికారి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ పబ్బు శ్రీనివాస్ గౌడ్, ఎంపిటీసీ ఎర్రబెల్లి రవీందర్ రావు, ఎంఎస్ఆర్ గ్రూప్ అధినేత నాయనేని సంపత్ రావు, ధర్మకర్తలు దేవేందర్ రావు, కుమార స్వామి, విజయ, భుజంగ రావు, ఆలయ సిబ్బంది రవి, శ్రావణ్, సుధాకర్, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎస్సార్

గణపురం, డిసెంబర్ 23, (ప్రభాతవార్త)



గణపురం మండల కేంద్రంలోని సీయోను ప్రార్థన మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలను పాస్టర్ బాల్లూరు సంపత్ రావు, సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఈశ్వర్, అల్లా, ఏసు సర్వమత సమ్మేళనం అంతా ఒకటే దేవుడని తెలిపారు. అదేవిధంగా క్రిస్మస్ వేడుకలను అందరూ సంతోషంగా జరుపుకోవాలని చర్చిల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, మాజీ ఎంపిపి వడ్లకొండ నారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఒరుగంటి కృష్ణ, పోసాల మహేష్, జోడు ప్రదీప్, నేరేళ్ల రాజు, సీనియర్ నాయకులు దూడపాక దుర్గయ్య, రేగురి లక్ష్మారెడ్డి, మామిడి నరసింహా స్వామి, గుజ్జ గంగాధర్ రావు, బూర రాజగోపాల్, వార్డు మెంబర్ గంధం ఓదాకర్, మామిళ్ల మల్లేష్, మోటర్ రాజేష్, దుగ్యాల వాణి, దేవేందర్ రావు, జానీ, బాల్య కుమార్, దావీద్, తూర్పాటి శంకర్, చింతంచెర్ల పరమేశ్వర్ పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు పెంచాలి

**-జిల్లా విద్యాధికారి రాంకుమార్**

కాటారం, డిసెంబర్ 23, (ప్రభాతవార్త)



జిల్లాలో విద్యాభివృద్ధి గురించి కృషి చేయాలని ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేస్తూ విద్యార్థుల యొక్క భవిష్యత్తు కొరకు ప్రణాళికలు తయారు చేసుకొని నాణ్యమైన విద్యను అందిస్తూ 100% ఉత్తీర్ణత కొరకు పాటుపడాలని జిల్లా విద్యాధికారి రాంకుమార్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల చింతకాని ప్రాథమి కోన్నత పాఠశాల, మహాముత్తారం మండలం కొర్లకుంట పాఠశాలలను తనిఖీ చేస్తూ అన్నారు. హైస్కూల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉన్నతి కార్యక్రమాన్ని అమలు చేయాలని విద్యా ర్థులకి గుణాత్మకమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను ఆదేశిస్తూ ప్రాథమిక పాఠశాలలో తనిఖీ చేస్తూ విద్యార్థుల ప్రగతి గురించి ఉపా ధ్యాయులతో చర్చిస్తూ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. డిఈఓ వెంట సెక్టోరల్ అధికారి లక్ష్మణ్, అసిస్టెంట్ కార్యదర్శి శనిగరపు భద్రయ్య ఉన్నారు.

# క్రీడాకారులను అన్ని విధాల ప్రోత్సహిస్తాం

**- వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని**

**ప్రభాతవార్త- బాలసముద్రం:**

క్రీడాకారులను అన్ని విధాల ప్రోత్సహిస్తామని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హన్మకొండలోని జవహార్లాల్ నెహ్రూ స్టేడియం రాష్ట్ర స్థాయి అండర్-19 బాలబాలికల కబడ్డీ క్రీడా పోటీలు ముగింపు రోజున వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ యువతీ యువకులకు క్రీడ రంగాల్లో రాణించడానికి ప్రత్యేమైనటువంటి పాలసీని తీసుకువచ్చి వారిని అభివృద్ధి పరుస్తామని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ద్రోహం చేస్తాయి. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్‌యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.






# భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

**పరకాల, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

అగ్రంపహాడ్ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టి సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. శనివారం అగ్రంపహాడ్ జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలిసారి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. సమ్మక్క సారమ్మ గద్దెలను దర్శించుకొని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిని మేడారంగా పిలువడే అగ్రంపహాడ్‌లో ఫిబ్రవరిలో జరిగే జాతరలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పిస్తున్న తీరును శాఖల వారిగా అధికారులను ఎమ్మెల్యేను అడిగి తెలుసుకున్నారు. గత జాతరలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తెలుసుకొని అవి తిరిగి పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను సూచించారు. ఏ పనులకు ఎంత మొత్తం నిధులు అవసరం ఉంటాయో డిపిఆర్‌లు తయారు చేసి సంబంధిత పై అధికారులకు పంపాలని అవసరమైన నిధులను సమకూర్చేందుకు కలెక్టర్ వద్దకు వెళ్లి మంజూరు చేయిస్తానని అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల విషయంలో రాజీపడకూడదని, నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తిచేసి అధికారులు గుర్తింపు తెచ్చుకోవాలని కాంట్రాక్టు తీసుకున్న వారే పనులు పూర్తిచేసే బాధ్యతను తీసుకోవాలని సబ్ కాంట్రాక్టర్లు ఉంటే చర్యలు తీసుకుంటామని అధికారులు ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కల్లాల కాడనే కాంటలు

**- రైతుల ముసుగులో దళారులు**
**- అప్పుల ఊబిలో అన్నదాత**
**- అవగాహన కల్పించని వ్యవసాయాధికారులు**

**పరకాల- ప్రభాతవార్త:**

ఏండ్ల నుంచి రైతుల వెతలు మారలే... వారి కష్టాలు మారలే.. రైతుల బాధలు పట్టించుకునే నాథులు కరువయ్యారు. దేశానికే రైతు వెన్నుముఖ అని జై జవాన్ జై కిసాన్ అని కీర్తిస్తున్నారు. కానీ దేశానికి అన్నం పెట్టే రైతన్నను పాలకులు పట్టించుకోవడంలేదు. వ్యాపారులు రైతుల నెత్తికొట్టి కోటీశ్వరులైతున్నారు. ఏ వ్యాపారస్తుడైనా ఏ అధికారైనా రైతులను నమ్మించి దగా చేస్తున్నారు. మండల పరిధిలో 11 రెవిన్యూ గ్రామాలున్నాయి. మండలంలో భూ విస్తీర్ణం 19వేల ఎకరాలు, ఇందులో 38 వందల ఎకరాలలో వరి సాగు చేశారు. పంటను వేసినప్పటి నుంచి పంట చేతికొచ్చే వరకు కంటి రెప్పల చంటి పాపల కాపాడి పెట్టుబడికి చేసిన అప్పుల కోసం ధాన్యాన్ని అమ్ముకుందామంటే సర్టిఫికేట్ తీసుకురావాలని అధికారులు కొర్రీలు పెడుతున్నారు. సమయానికి అధికారులు దొరకరు దొరికిన పట్టాపాసు పుస్తకం, బ్యాంక్ అంకౌంట్, ఆధార్‌కార్డు, జిరాక్సులు తీసుకురావాలని చెబుతూ పలుమార్లు తిప్పటంతో, డబ్బులు సమయానికి రాకపోవడంతో, పంటకు చేసిన కూళ్లు, పెట్టుబడి ప్రాణం మీద ఉండటంతో విసుగు చెందిన రైతన్న ప్రయివేటు దళారులకు ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనపు భావించిన దళారుల క్వింటాలను రూ. 400 నుంచి 500 తక్కువ ఇస్తూ, తూకంలో సంచి బరువు కిలో, తరుగు కిలో కట్ చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు. రైతుల దగ్గర నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఆ ధాన్యాన్ని పిఎసిఎస్‌లో రైతుల ముసుగులో దళారుల లాభం పొందుతున్నారు. రైతుల పట్టా పాసుల ద్వారా అమ్ముకొని లాభాలు గడిస్తున్నారు. మధ్య దళారి వ్యవస్థ రూపు మాపుతామంటున్న ప్రభుత్వం అందుకు తగు చర్యలు తీసుకోక పోవడం మూలంగా దళారులను ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినా ఇప్పటి వరకు అమలు కాలేదు.



## వినియోగదారులు తమ హక్కులను తెలుసుకోవాలి



**ప్రభాతవార్త- సుబేదారి:**

వినియోగదారులు తమ హక్కులను తెలుసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. శనివారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రాధికగుప్తా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలోని ప్రతి వినియోగదారు వినియోగదారుల చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం 1986 ప్రకారం ప్రతి ఒక్కరు తమ హక్కులను తెలుసుకోవాలన్నారు. వినియోగదారులకు సంబంధించిన ప్రతి విషయంపై అవగాహన పెంచేందుకు జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. వినియోగదారులు ఏ వస్తువునైనా కొనుగోలు చేసినప్పుడు తప్పని సరిగా రశీదు అడిగి తీసుకోవాలన్నారు. జీఎస్టీ ఛార్జీల పేరుతో అదనంగా చెల్లించాలని ఎవరైనా అడిగినట్లయితే వారిపై జిల్లా అధికారులకి తెలియజేయాలన్నారు. వినియోగదారులను ఇబ్బందులు పెడితే చర్యలు చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ ఎం.హరిప్రసాద్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ మహేందర్, తహసీల్దార్ డీఎవో విజయలక్ష్మి, డిప్యూటి తహసీల్దార్లు రమేష్, కృష్ణ, సత్యనారాయణ, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వేణు, బీసీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ సీనియర్ అసిస్టెంట్ ఎండి. అజాద్, ఆహ్మద్, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు రతన్‌సింగ్‌ఠాకూర్, వినియోగదారుల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పీవీ నరసింహరావు విగ్రహానికి నివాళ్లర్పించిన బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు

**ప్రభాతవార్తప్రతినిధి- హనుమకొండ:**



హనుమకొండలోని జోహార్‌లాల్ నెహ్రూ స్టేడియం ప్రాంగణంలో గల మాజీ ప్రధాని పీవీ నరసింహరావు వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ఆర్థిక ప్రగతిలో ముందుకు తీసుకెళ్లిన నాయకుడు పీవీ నరసింహరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేసిన మాజీ ప్రధాని తాను చనిపోయినపప్పుడు కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన బిడ్డ ప్రధానమంత్రి కావడం మన ప్రాంతానికే గర్వకారణమని తెలిసి అలాంటి నాయకున్ని స్మరించుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అనేక కార్యక్రమాలను నిర్వహించిన ఘనత కేసిఆర్‌కు దక్కుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ పీవీ నరసింహరావు సేవలను గుర్తించి, వారికి అన్ని రకాలుగా కార్యక్రమాలు నిర్వహించాలని అలాగే వారి కుటుంబ సభ్యులకు సముచిత స్థానం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్ సంకు నర్సింగ్, ఉమ్మడి వరంగల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నయిమూమద్దిన్, మాజీ డిప్యటి మేయర్ సిరాజూద్దిన్, నాయకులు జానకీరామ్, పరుశురాం, వెంకన్నతో ఆటు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**ప్రభాతవార్త- బాలసముద్రం:**

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. బట్టల బజారులోని బాలానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించారు. ఉత్తర ద్వారం గుండా భక్తులను దర్శనం ఇచ్చిన స్వామివారు. గోవింద నామస్మరణతో మారుమోగుతున్న ఆలయ ప్రాంగణం. వరంగల్ చౌరస్తాలోని గీతా భవన్‌లో భక్తులకు దర్శనమిచ్చిన వెంకటేశ్వరస్వామి. కాశిబుగ్గలోని రంగనాయక స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు, ఉత్తర ద్వారం గుండా భక్తులకు రంగనాయక స్వామి దర్శనమిచ్చారు.

## దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే

**- ప్రిన్సిపాల్ ఎస్.దర్మేంద్ర**

**ప్రభాతవార్త- సుబేదారి:**



దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని ప్రిన్సిపాల్ ఎస్. దర్మేంద్ర అన్నారు. జిల్లా స్థాయి యువజన ఉత్సవాల సందర్భంగా హనుమకొండ జెఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, డి.వాహిని, ఎంపిసి ద్వితీయ సంవత్సరం, (పోస్టర్ తయారీ), బి.సిద్దు, ఎంపిసి ప్రథమ సంవత్సరం(కథ రచన) విభాగాల్లో ద్వితీయ స్థానం పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.దర్మేంద్ర వారిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని ప్రపంచ వ్యాప్తంగా శాస్త్ర, సాంకేతికత అభివృద్ధి చెందుతున్న తరుణంలో దానికనుగుణంగా విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రతి నిత్యం మంచి పరిజ్ఞానాన్ని పొంది ఉన్నత శిఖరాలకు చేరుకొని వారి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ కార్యక్రమ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధాయపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన జిల్లా ఫిషరీస్

**అధ్యక్షుడు పులుగుజ్జు వెంకన్న, డైరెక్టర్లు**

**ములుగు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్కను ములుగు జిల్లా మత్స్య సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పులుగుజ్జు వెంకన్న, డైరెక్టర్లు హైదరా బాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పులుగుజ్జు వెంకన్న ముదిరాజులు ఎదుర్కొంటున్న పలు విషయాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ పాలనలో ముదిరాజులకు ఎలాంటి న్యాయం జరుగలేదని, ప్రధానంగా ఉచిత చేప పిల్లల పథకంలో దళారులే లాభం పొందారని, దళారుల వ్యవస్థ ఉండకూడదని తెలిపారు. రైతు బంధు లాగా మత్స్య సహకార సంఘాల అకౌంట్స్‌లో డబ్బులు వేయాలని, జూన్ నెలలో చెరువుల్లో పిల్లలను పోస్తేనే పెరుగుతాయని అన్నారు. ప్రమాదవశాత్తు మత్స్యకారుడు చనిపోతే లైసెన్సుతో పనిలేకుండా ఇన్సూరెన్స్ ఇవ్వాలని ఆయన మంత్రిని కోరారు. ఈ సందర్భంగా అనేక రకాల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రి సీతక్కకు జిల్లా అధ్యక్షుడు వెంకన్న అందజేశారు. మంత్రి సీతక్కను కలిసిన జిల్లా డైరెక్టర్లు గోల్కొండ రవి, సాద శంకర్, అలువాల అయిలయ్య, తీగల వీరన్న లు ఉన్నారు.



# ములుగు వార్త

# బరిగలపల్లి పాఠశాలలో నో బ్యాగ్ డే

**ములుగు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని బరిగలపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న ఆధ్వర్యంలో శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు, ప్రాజెక్టు వర్క్ పోటీలు, ఒక నిమిషంలో ఒక పేరా కథ చదవడం, గ్రంథాలయ పుస్తక పఠన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం చదువు చెప్పడమే గాకుండా వారికి కళా నైపుణ్యాలను చివరి శనివారం నేర్పించడం జరుగుతుందని



అన్నారు. తరగతి వారి విషయాలైన తెలుగు, ఇంగ్లీషు, గణితం, ఈవీఎస్‌లో సాధించాల్సిన అభ్యసన ఫలితాలు ఆశించిన దానికంటే ఎక్కువగా సాధించే అవకాశం ఉందని ప్రధానోపాధ్యాయులు పోషన్న తెలిపారు. విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వలన ప్రతి నెల ఒక విద్యార్థి నుండి మొదలుకొని 10 మంది విద్యార్థులు 100 శాతం హాజరయ్యే సంఖ్య పెరగడం జరిగిందన్నారు. చివరగా సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మాసాలలో 100 శాతం హాజరైన విద్యార్థులు ప్రార్థన, లాస్య, రోహిత్, శ్రీవల్లి, జయవర్ధన్, మనుశ్రీ, శాలెం, సుశాంత్, శ్రీవైష్ణవి, శ్రావ్య, శ్రీవర్షశ్రీ, ఏంజలినా, మహేష్, అక్షిత, మనస్విని, సుశాంత్, విశ్వన్, శ్రీనాథ్, చైత్రలు ఉన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్, మంద రాజు, అంగన్ వాడీ టీచర్ ప్రమీల, శిరీష్ పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్

**చెరువుకు మరమ్మతు చేయాలని వినతి**

**రైతులను మత్స్యకారు లను ఆదుకోవాలి**

**లక్ష్మీదేవిపేట మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ శంకర్**

**వెంకటాపూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట శివారులోని మారేడు గొండ చెరువుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్కను లక్ష్మీదేవిపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ సాద శంకర్ హైదరాబాద్‌లో మంత్రి నివాసంలో వినతి పత్రం అందజేశారు. గత వర్షాకాలం సీజన్‌లో కురిసిన అతి భారీ వర్షాలకు వచ్చిన వరద కారణంగా చెరువు కట్టకు ఐదు చోట్ల గండ్లు పడ్డాయి. ఫలితంగా రైతుల పంట పొలాలతో పాటు, మత్స్యకారులు నష్టపోయాదరు. మత్స్యకారులు పెంచుకున్న చేప పిల్లలు గత సంవత్సరం కూడా పట్టుకోక పోవడంతో అవి పెరిగి సుమారు రూ.30 లక్షల విలువ చేసేవి వరద నీటిలో కొట్టుకుపోయి తీవ్రంగా నష్టపోయారని వినతి పత్రంలో పేర్కొన్నారు. చెరువు కట్టను మరమ్మతు చేయాలని, నష్టపోయిన మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకునే చొరవ చూపాలని సాద శంకర్ మంత్రి సీతక్కను కోరారు. ఈ విషయంపై స్పందించిన సీతక్క ఐబి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# శ్రీ రామకృష్ణ సేవా ట్రస్టు ఔదార్యం

**మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం**



**ములుగు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని సర్వాపూర్ గ్రామానికి చెందిన ఈసం రాజ బాబు అనారోగ్యం ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న రామకృష్ణ సేవా ట్రస్టు చైర్మన్ శ్రీ నాగరమేష్ ఆదేశాల మేరకు శనివారం కమిటీ సభ్యులు గుండెబోయిన రవి గౌడ్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ రామకృష్ణ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల నుండి ఇప్పటి వరకు మూడు వేల మందికి సహాయం చేయడం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గుండెబోయిన శ్రీహరి గౌడ్, అప్పాజీ ఐలయ్య, ఈక కుమార్, ఈక లక్ష్మయ్య, సర్వాపూర్ సర్పంచ్ దబగట్ల జయ రవి, శోభన్, గుమ్మడి అశోక్, పాపయ్య, సారంగం, శ్రీకాంత్, లింగస్వామి, సాంబ శివరావు తదితరులు 25 మంది పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



**ములుగు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో టీఎన్జీవోస్ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా జరుపనైనది. ఉద్యోగులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ కోశాధికారి లాల్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి మహిళా ఉద్యోగుల అధ్యక్షులు చైతన్య, జాయింట్ సెక్రటరీ శ్రీధర్ రావు, ములుగు యూనిట్ కార్యదర్శి ప్రదీప్, శ్రీవాణి, రఘు ప్రసాద్, రాం గోపాల్, రమేష్, సౌమ్య రెడ్డి, జయసింత, ఇందిరా, కవిత, వర్ష, జయ, రజిని, రమ, టీఎన్జీవోస్ యూనియన్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ఆచార్య మురళీదర్శన్ సేవలు వినియోగించుకోవాలి



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :** ఫార్మర్ డైరెక్టర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూఢిల్లీ ఆచార్య మురళీ దర్శన్‌ను శనివారం కేయూ ఫార్మసీ ప్రొ.గాదె సమ్మయ్య కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి సన్మానించారు. ప్రొ.మురళీ దర్శన్ యొక్క సలహాలు సూచనలను, నాలెడ్జిని, నైపర్ హైదరాబాద్ ఉపయోగించుకుని ఎంబీఏ ఫార్మా కోర్సును ప్రారంభించడం జరిగిందని, అదేవి ధంగా ఆచార్య దర్శన్ సలహాలు సూచనలు నాలెడ్జ్‌ను ఉపయో గించుకుని భారతదేశం, విదేశాలలో పేరు ప్రతిష్ఠ ఉన్నటువంటి కాకతీయ యూనివర్సిటీలోని ఫార్మసీ కళాశాలలో ఎంబీఏ ఫార్మా కోర్సును ప్రారం భించడానికి సహాయ సూచనలు, సహకారంను అందచేసి విద్యార్థు లకు ఫార్మా వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రొ.మురళీదర్శన్ అమూ ల్యమైన సమయం ఒక సెమినార్ ఇవ్వవలసిందిగా ప్రొ.గాదె సమ్మయ్య కోరారు.

# గణితంలో స్వర్ణాకర్‌కు డాక్టరేట్



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :** కేయూ గణితశాస్త్ర విభాగం పరిశోధకుడు స్వర్ణాకర్ దోర్నాల కు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ స్వర్ణాకర్ "హైబ్రిడ్ కంప్యుటేషనల్ మెథడ్స్ ఫర్ ఎ క్లాస్ ఆఫ్ సింగులర్ పర్టబేషన్ ప్రాబ్లమ్స్" అనే సిద్ధాంత గ్రంథాన్ని సహాయ ఆచార్యులు డాక్టర్ జీబీఎస్ఎల్ సౌజన్య పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. డాక్టర్ స్వర్ణాకర్‌ను విద్యార్థులు, స్కాలర్లు, అధ్యాపకులు అభినందించారు.

# నేషనల్ హైవేపై యూ టర్న్ వద్ద జరుగుతున్న ప్రమాదాలను నివారించాలి

**ఎన్‌హెచ్ఆర్‌సీ రాష్ట్ర నాయకులు మహేందర్**

**ములుగు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని నేషనల్ హైవే 163 పై ఉన్న యూ టర్న్ వద్ద జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ఈసీ మెంబర్ చల్లూరి మహేందర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి శనివారం వినతి పత్రం అందజేశారు. యూ టర్న్ వద్ద ఉన్న చెట్ల కారణంగా హైవే డివైడర్, ఫ్లాటోలు ఫెక్సీలు ఉండటంతో వచ్చే వాహనాలు కనిపించడంలేదని, దీనితో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఎన్‌హెచ్ఆర్‌సీ జిల్లా అధ్యక్షులు పాల్తీయ రాజశేఖర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యం వీడని మేడారం పనులు..!

**-రోడ్ల మరమ్మత్తులు చేపట్టని ఆర్అండ్‌బి అధికారులు -భక్తుల పెరుగుతునందున చెప్పిన పట్టించుకోరా -త్రాగునీరు పనులు పారిశుద్ధ్యం పనులపై శ్రద్ధ చూపండి -ఈ మధ్యలో ఇద్దరు మంత్రుల సమీక్షా ఉంటుంది జాగ్రత్త -పర్యవరణ పరిరక్షణ చూడవాల్సి ఉంటుంది -ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



మేడారం ప్రభాతవార్త:

నిర్లక్ష్యం నీడలో మేడారం పనులు ఉన్నాయి. భక్తుల రద్దు పెరుగుతుంది. పొరుగు రాష్ట్రాల నుండి వాహానాలలో తరలి వస్తున్నారు. జాతర పరిసరాలలో వాహానలను నిలుపుకొని వీడిది గృహాలలో కొందరూ, చెట్ల కింద మరికొందరు వంట వార్పు చేస్తున్నారు. మూడోవ రోజు తిరిగి వెళ్తున్నారు. ఈ విధంగా భక్తుల రాక పెరుగుతుంది. ఇంక జాతర 57 రోజులే మిగిలింది. జాతరను సందర్శించిన కలెక్టర్ దృష్టికి పనుల వ్యవహారం తెలిసింది. జాతర పరిసరాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్‌కు పనులు చేపట్టిన దాఖలాలు మాములుగానే ఉంది. ఆయా శాఖల అధికారుల వ్యవహార శైలిపై కలెక్టర్ మండిపడ్డారు. ఇది ఇలా ఉండగా పొరుగు రాష్ట్రాల నుంచి వాహానాలలో వస్తున్న భక్తులు మేడారం చెరుకుంటున్నారు. రోడ్ల మరమ్మత్తులు చేపట్టకపోవడంతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా భక్తుల రద్దీ పెరుగుతుండడంతో త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో ఎక్కడ పెట్టిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. అధికారుల శైలిపై జిల్లా ఉన్నతాధికారులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల్లో ఇద్దరు మంత్రుల పర్యటన మేడారంలో ఉందని అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారని, పదే పదే చెబుతున్నప్పటికి ఈ చెవితో విని, ఆ చెవితో వదిలివేస్తున్నారని కలెక్టర్ అన్నారు. అంతే కాకుండా హైదరాబాద్ నుంచి పర్యవరణ వేత్తలు మేడారాన్ని సందర్శించారు. కోట్లది మంది భక్తుల రాకతో పర్యావరణం పడు అవుతుందని, అందుకోసం పకడ్బందీ చర్యలు చూడవాల్సి ఉందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అడవీ శాఖ అధికారులు స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, భక్తులకు కావాల్సిన సామాగ్రిని అందుబాటులో ఉంచుతారని దుకాణాదారులు షాపులకు కావాల్సిన సామాగ్రిని తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికా రులు, పంచాయతీ రాజ్ అధికారులు, స్థానిక అధికారులు, తహసిల్దార్ తోట రవీందర్, డీపీఓ వెంకయ్య, ఎంపీడీఓ ప్రసాద్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

**ఏటూరునాగారం వార్త**

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణి చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

ప్రభాతవార్తప్రతినిధి-హనుమకొండ:



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను లబ్ధిదారులకు పెళ్లికి ముందు అందించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికను రూపొందిస్తున్నదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం గీసుగొండ మండలంలోని కొనయమాకుల రైతువేదికలో గీసుగొండ మండల పరిధిలోని 73 మంది లబ్ధిదారులకు 7301168 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణిలో కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని సంవత్సర కాలం పట్టడమే నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామిని 100 రోజులలో నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని పెళ్లికి ముందే కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణి చేసేలా కృషి చేస్తామని లబ్ధిదారులు కూడా పెళ్లికి ముందే దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్ధిపొందాలన్నారు.

## గ్రామాల్లో కొనసాగుతున్న సిఆర్‌పిల సర్వే

చెన్నారావుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త



బడిబయట ఉన్నటువంటి విద్యార్థులను గుర్తించేందుకు గాను సిఆర్‌పిలు గ్రామాల్లో చేపట్టిన సర్వే నిరంతరం కొనసాగుతుంది. పాఠశాలల్లో హాజరుశాతాన్ని పెంచి డ్రాప్‌ఔట్‌లను తగ్గించేందుకు గాను ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నెల 11 నుండి గ్రామాల్లో సిఆర్‌పిలు సర్వే కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఎల్లాయిగూడెం కాలనీలో సిఆర్‌పి హేమలత శనివారం సర్వే చేపట్టగా పాఠశాలకు వెళ్లని ఇద్దని చిన్నారులను గుర్తించారు. వారిని స్థానిక ఎల్లాయిగూడెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చేర్పించారు. ఇలానే అన్ని గ్రామాల్లో సర్వే పూర్తి చేసి బడికి వెళ్లని చిన్నారులను గుర్తించి లక్ష్యాన్ని చేరుకుంటామని వారు పేర్కొన్నారు. ఇందుకు విద్యార్థుల తల్లిదండ్రులు తమవంతు సహకారం అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు ఆంగోతు భద్రయ్య, ఉపాధ్యాయులు యాకయ్య, కుమారస్వామి, రజిత, రమాదేవి, సిఆర్‌పిలు హేమలత, శిల్ప, సంపత్, బాలు, స్వామి, తదితరులు ఉన్నారు.

## యువజన పోటీల్లో సత్తాచాటిన కస్తూర్బా విద్యార్థినీలు



చెన్నారావుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త

చెన్నారావుపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకులం విద్యార్థినీలు జిల్లా స్థాయి యువజన పోటీల్లో సత్తాచాటినట్లు గురుకులం స్పెషల్ ఆఫీసర్ మెట్టుపెల్లి జ్యోతి తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన జానపద నృత్యాల యువజన పోటీల్లో కస్తూర్బా ఇంటర్ విద్యార్థినీలు దివ్య, స్రవంతి, బిందు, సుస్మిత, లక్ష్మి, కావ్య, అనుశ్రీ, కమల, పూజ, లావణ్య, సంతోష, ఝాన్సీలు పాల్గొన్నారన్నారు. వీరంతా గ్రూప్ సింగ్‌లో ప్రదర్శన చేపట్టి మొదటి బహుమతి అందుకొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారన్నారు. వీరంతా గైడ్ ఉపాధ్యాయురాలు తేజస్విని ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ పొందారన్నారు. అలాగే లైఫ్ స్కిల్ విభాగంలో అంజలి ద్వితీయ బహుమతి పొందారన్నారు. గైడ్ టీచర్ పల్లవి ఆధ్వర్యంలో మెలుకువలు తీసుకున్నారన్నారు. జిల్లా స్థాయిలో సత్తాచాటి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల తాము సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ మేరకు వారిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది

**ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కాకులమర్రి**



ఏటూర్‌నాగారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త:

ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి పోటీ చేసిన బడే నాగజ్యోతికి 70 వేల ఓట్లు వేసి వేశారని, అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలె తెలియజేస్తూ ప్రజలు అధైర్య పడవద్దని, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణరావు (లక్ష్మణ్‌బాబు) కార్యకర్తలకు, ప్రజలకు ధైర్యం చెప్పారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏది ఏమైనా ప్రజా తీర్పును మనం గౌరవించుదామని, గిరిజన శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)ను స్వాగతిస్తూ దళిత బంధు, గృహలక్ష్మి విషయమై రాజకీయం చేయకూడదని దళితుల జీవితాలలో వెలుగులు నింపాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలి ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టారని, రెండవ విడతలో 1100 యూనిట్లు కలెక్టర్ల ద్వారా ఎంపిక చేసి మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా గృహలక్ష్మి పథకం ద్వారా గృహలక్ష్మి పథకం ప్రవేశ పెట్టి 3 వేల ఇళ్ల పట్టాలను ప్రజలకు అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాని ఫెస్టోలో ఇచ్చిన హామీలు దళిత బంధు, గృహలక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో అమలు చేయాలని మంత్రి సీతక్కను కోరారు. ఈ కార్యక్రమంలో మాజి గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జిల్లా కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, ఎంపిపి అంతటి విజయ నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఎండి. ఖాజా పాషా, కూనూరు మహేష్ గౌడ్, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, పొడెం కృష్ణ ప్రసాద్, శివాలయం చైర్మన్ తాడూరి రఘు, కన్నాయిగూడెం అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య, సప్పిడి రాంనర్సయ్య, మాదరి రామయ్య, జాడి భోజారావు, పర్వతాల రమేష్‌బాబు, వావిలాల ముత్తయ్య, రాజేష్, రాంబాబు, కొండాయి చిన్ని, ప్రశాంత్, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పేద క్రైస్తవులకు బట్టల పంపిణి

చెన్నారావుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త



పేద క్రైస్తవ కుటుంబాలకు ప్రభుత్వం శనివారం బట్టల పంపిణి చేపట్టింది. క్రిస్మస్ పర్వదినాన్ని పుస్కరించుకొని క్రైస్తవులకు ప్రభుత్వం ఉచిత బట్టల పంపిణి కార్యక్రమం చేపట్టింది. ఈ మేరకు మండలంలోని అమీనాబాద్‌లోని రైతు వేదిక వద్ద తహసీల్దార్ ఫణికుమార్ ఎస్ఐ శ్రీనివాస్, ఎంపిపి బాదావత్ విజేందర్, ఎంపిడివో భారతి గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరికి ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఉచిత కానుకలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌రాజు, ఎంపిటిసి రమాబాయి, మంద యాకయ్యగౌడ్, బండి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మక్కజొన్న రైతుకు సన్మానం

గంగారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



మక్కజొన్న కోత దినోత్సవం సందర్భంగా గంగారం గ్రామానికి చెందిన మక్కజొన్న రైతు వజ్జ లక్ష్మయ్యను పయోనీర్ కంపెనీ జిల్లా మేనేజర్ వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. తమ కంపెనీ విత్తనాలు ఉపయోగించి అధిక దిగుబడి సాధించిన రైతు లక్ష్మయ్యను అభినందించి సన్మానించారు. పి 3302 రకం మక్కజొన్న రకం ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదర్కొని కూడా అధిక దిగుబడిని ఇస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పలువురు రైతులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో దివ్యపడిపూజ మహోత్సవం

నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త



స్థానిక పట్టణంలోని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవంలో 38వ మహాఅన్నదానంలో దివ్యపడిపూజ దాత దేవునూరి లక్ష్మి అంజయ్య గుప్తా కుటుంబ సభ్యులు ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించగా పడిపూజ నిర్వహకులు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీశ్రీ మాన్ సి.వెంకటేష్‌శర్మ గురుస్వాములు మూలవిరాట్ గర్భగుడి నుండి పచ్చలోహ అయ్యప్ప స్వామి విగ్రహం మండపంలో దాత శిరస్సుపై ధరించి ప్రదర్శనలు చేయగా గజస్థంబం ముందు 18 పడిమెట్లపై స్వామివారిని ఆశిస్సులు చేయగా పడిపూజ దాత కుటుంబ సమేతంగా నిర్వహిచాంచారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, దొడ్డ రవీందర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్యగుప్తా, బాల్నె సర్వేశం, చింతల కమలాకర్‌రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మినారాయణ, ఇరుకుల వీరలింగంగుప్తా, దొడ్డ వేణుగుప్త, మల్యాల రాజుగుప్తా, శింగిరికొండ వేణుగోపాల్‌గుప్తా, మిడిదొడ్డి బాబురావు, ఆకుల ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు నాయకులు కళ్యాణ రాముడు బృందం, గురుస్వాములు, ఆలయ అర్చకులు, వంటశాల బృందం భరత్, కార్తిక్, రాము, శ్రీధర్‌లతో పాటు దాతలు కుటుంబ సబ్యులు బంధుమిత్రులు పలు గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పివి నర్సింహరావు వర్ధంతి వేడుకలు

*మహబూబాబాద్,డిసెంబర్23,ప్రభాతవార్త*

భారత మాజీ ప్రధానమంత్రి పివి నర్సింహ రావు 19వ వర్ధంతిని శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ పివి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పివి బౌభాషా కోవిదుడని, మృదుస్వభావి, సాహితివేత్త, రాజనీతిజ్ఞుడు అయిన పీవి నర్సింహ రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ క్యాబినెట్‌లో మంత్రిగా అనేక శాఖల్లో బాధ్యలు నిర్వ హించారన్నారు. రాజీవ్‌గాంధీ మరణాంతరం భారత దేశ పగ్గాలను చేతబట్టి నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉండడంతో అనేక సంస్కరణలు అమలు పరిచి విదేశి కరెన్సీ భారత దేశానికి రావడంలో కీలకపాత్ర పోషించాడన్నారు. పివీ నర్సింహ రావు ఆశయాలను ముందుకు తీసుకపోవాల్సిన బాధ్యత తెలంగాణ రాజకీయ నాయకులపై, యువతపై ఉందన్నారు. మైనార్టీ ప్రభుత్వాన్ని అంత్యంత శక్తివంతంగా ఐదు సంవత్స రాలు పూర్తిచేసుకున్న రాజనీతిజ్ఞులు పివి నర్సింహ రావు అని మొట్టమొదటి దక్షిణ భారత దేశానికి చెందిన తెలుగువాడు దేశ ప్రధాని కావడం మన తెలంగాణ ప్రజలు హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ఎస్టిసెల్ కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, పట్టణ ఓబిసి అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, ఓబిసి రాష్ట్ర కోఆర్డినేటర్ రాందాస్, వార్డు కౌన్సిలర్ బుజ్జి వెంకన్న, హరినాయక్, వెంకటేశ్వర్లుచారి, చెన్న సీతారాములు, రామరాజు, దిలీప్, శంకర్‌నాయక్, రాములునాయక్ పాల్గొన్నారు.



# అన్ని మతాల సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

*మరిపెడ,డిసెంబర్23,ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మతాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రు నాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రం లోని భార్గవ ఫంక్షన్ హాలులో చిన్న గూడూరు, మరిపెడ మండలాల్లోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం కింద 56మందికి చెక్కులను, 360మంది సొదరులకు క్రిస్మస్ దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని మతాల ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ఎంతో శమటోర్చి నా గెలుపు కోసం కృషిచేసిన కార్యకర్తలకు, ఓట్లు వేసిన ప్రజలకు ధన్య వాదాలు తెలిపారు. డోర్నకల్ నియోజ కవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఉప్పల వెంకటేశ్వర్లు, ఎంపిడివో ధన్‌సింగ్, డిటి నంద, మున్సిపల్ కమిషనర్ రాజు, మండల కాంగ్రెస్ నాయకులు రఘు వీరారెడ్డి, వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మాజీ ఎంపి టిసి గంధసిరి అంబరీష, సీనియర్ నాయ కులు కాలం రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, మైనార్టి అధ్యక్షుడు ఎండి అజీజ్, ఎండి అప్సర్, ఉపేందర్, గంధసిరి కృష్ణమూర్తి, బోర గంగయ్య, వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, దేవరశెట్టి కృష్ణమూర్తి, వెంకన్న, వీరన్న, నిర్మల్‌రాజ్, లక్ష్మయ్య, వీరభద్రం, సురష్, వెంకట్‌సాయి, దస్రు పాల్గొన్నారు.



# అరిగోస పడుతున్న అన్నదాత

**ఆరని భూములతో అవస్థలు**

**కోత మిషన్‌లు దొరకక ఇబ్బందులు**

**చైన్ మిషన్‌లతో రైతులకు అర్ధిక భారం**

**ఎకరానికి చైన్ మిషన్‌కు రూ.5 వేల నుండి 7 వేలు**

*ములుగు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :*

గత కొద్దిరోజుల క్రితం కురిసిన అకాల వర్షాలు రైతులకు శాపంగా మారాయి. ఇప్పటి వరకు ఎంతో కష్టపడి పంట పండించిన రైతులకు పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు కురువడంతో భూములు తడారక పోవడంతో పంట కోత కోయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరికోత సమయంలో మిషన్‌ల కొరత కారణం ఒకటైతే పంట భూములు ఆరక పోవడంతో టైర్ల మిషన్‌లు నడువక కోతలు ఆలస్యమవుతున్నాయి. దీనితో దిగబాటులో సైతం కోసేందుకు వినియోగించే చైన్ మిషన్‌లు కొరత కారణంగా రామప్ప ఆయకట్టు పరిధిలో వరికోతలు మరింత ఆలస్యమవుతున్నాయి. గత పదిహేను రోజుల క్రితమే కోయాల్సిన వరిచేనులు ఆలస్యమవుతుండటంతో వరి పైరు తారి పోతుంది. టైర్ల మిషన్ గంటకు రూ. 2 వేలు తీసుకుంటుండగా, చైన్ మిషన్ గంటకు రూ. 3500 లు తీసుకుంటున్నారు. మామూలుగా నైతే ఎకరం పొలం కోయడానికి 1 గంట సమయం తీసుకుంటుందని, దిగబాటు కారణంగా చైన్ మిషన్‌తో కనీసం సుమారు రెండు గంటల సమయం పడు తుందని దీనితో రూ.7 వేల వరకు చెల్లించాల్సి వస్తు oదని రైతులు పేర్కొంటు న్నారు. దీనితో రైతులపై ఆర్థికంగా మరింత భారం పడుతుండటంతో రైతులు తీవ్ర ఆవేదన చెందు తున్నారు. ములుగు జిల్లాలో ప్రధాన జలాశయాలైన రామప్ప, లక్నవరం తో పాటు కుంటలు చెరువులు అనేకం ఉన్నాయి. సాగునీరు లేని కారణంగా జిల్లాలోని రైతులు అధిక విస్తీర్ణంలో వరిని సాగు చేస్తున్నారు. ఎన్నో అశలతో వరిసాగు చేసిన రైతులు పంట చేతికొచ్చే సమయంలో అనుకోని రీతిలో వర్షాలు కురువడంతో పంట దిగుబడి సైతం తగ్గుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు.



# శాంతి సమానత్వాలకు నిదర్శనం

**ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

*పాలకుర్తి, డిసెంబరు 23 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ కేక్ కట్‌చేసి క్రైస్తవులనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రపంచంలో అత్యధిక శాతం క్రైస్తవ మతం ఉందని, శాంతి సమాధానాలు, సమానత్వాలకు నిదర్శనమన్నారు. నియోజకవర్గ పరిధిలో పేద క్రైస్తవులు క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని ప్రభుత్వం తరుపున కానుకలను పంపిణీ చేశారు. క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈసందర్భంగా క్రైస్తవులందరికి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ శాంతి సమాధానాలకు సమానత్వాలకు మనుషులకు మనుషులు తోడుగా ఉండేందుకు క్రీస్తు బోధనలు ఉపయోగపడుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రిస్మస్ పండుగ కానుకల పంపిణీ, విందుభోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, తద్వారా పేద క్రైస్తవులకు ఎంతో ఉపయోగకరంగ ఉంటుందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



# నర్సింగ్ కళాశాల విద్యార్ధినిలకు వసతి సౌకర్యం కల్పించాలి

*మహబూబాబాద్, డిసెంబర్23,ప్రభాతవార్త*



మహబూబాబాద్‌లో గత సంవత్సరం మంజూరైన నర్సింగ్ కళాశాలలో ప్రస్తుతం సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థినీలు తమకు వసతి సౌకర్యం కల్పించాలని విద్యార్థినిల తల్లిదండ్రులు శనివారం జిల్లా కలెక్టర్ శశాంకకు వినతిపత్రం అందజేశారు. మొదటి సంవత్సరం హాస్టల్ సౌకర్యం కల్పించి ఈ యెడాది హాస్టల్ సౌకర్యం లేదని ప్రిన్సిపల్ సమాదానం ఇచ్చారన్నారు. అదేవిధంగా మరో రెండు సంవత్సరాలు చదువాల్సి ఉండగా మా పిల్లలు ఎక్కడ ఉండి చదవాలని వారి తల్లిదండ్రులు ప్రశ్నించారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్‌ను కలసి పిర్యాదు చేస్తామన్నారు. పిల్లలకు హాస్టల్ వసతితో పాటు సెక్యూరిటి ఇవ్వాలని వారు కోరుతున్నారు. -ప్రిన్సిపల్ వివరణ: మొదటి సంవత్సరం విద్యార్థినిలకు హాస్టల్ వసతి కల్పించామన్నారు. ఈ విద్యాసంవత్సరం మొదటి సంవత్సరం పిల్లలు కూడా రావడంతో హాస్టల్ గదులు సరిపడా లేకపోవడంతో సమీపంలో ఉన్న వార్డు కౌన్సిలర్‌ను పిలిపించి రూం

# భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



అగ్రంపహాడ్ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టి సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. శనివారం ఆగ్రంపహాడ్ జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలిసారి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. సమ్మక్క సారమ్మ గద్దెలను దర్శించుకొని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిని మేడారంగా పిలువడే ఆగ్రంపహాడ్‌లో ఫిబ్రవరిలో జరిగే జాతరలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పిస్తున్న తీరును శాఖల వారిగా అధికారులను ఎమ్మెల్యేను అడిగి తెలుసుకున్నారు. గత జాతరలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తెలుసుకొని అవి తిరిగి పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను సూచించారు. ఏ పనులకు ఎంత మొత్తం నిధులు అవసరం ఉంటాయో డిపిఆర్‌లు తయారు చేసి సంబంధిత పై అధికారులకు పంపాలని అవసరమైన నిధులను సమకూర్చేందుకు కలెక్టర్ వద్దకు వెళ్లి మంజూరు చేయిస్తానని అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తిచేసి అధికారులు గుర్తింపు తెచ్చుకోవాలని కాంట్రాక్టు తీసుకున్న వారే పనులు పూర్తిచేసే బాధ్యతను తీసుకోవాలని సబ్ కాంట్రాక్టర్లు ఉంటే చర్యలు తీసుకుంటామని అధికారులు ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా ఫిషరీస్ డైరెక్టర్ శంకర్‌ను సన్మానించిన మంత్రి డా. సీతక్క

*వెంకటాపూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :*

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క లక్ష్మీదేవిపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ సాద శంకర్ జిల్లా ఫిషరీస్ డైరెక్టర్‌గా ఎన్నికైనందున హైదరా బాద్‌లో శాలువాతో సన్మానించారు. తనను సన్మానించిన సీతక్కకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు...



# వరంగల్ తూర్పులో ఫ్రీ క్రిస్మస్ సంబరాలు

### పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ కేక్‌కట్ చేసి దుస్తులు పంపిణీ చేసిన మంత్రి, కలెక్టర్

*ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్*

క్రిస్మస్ పండుగను పురస్కరించుకని ప్రభుత్వం అధికారికంగా ఫ్రీ క్రిస్మస్ సంబరాలు శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అబ్బ్నాస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ ఫ్రీ క్రిస్మస్ వేడుకలకు మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై కేక్‌కట్ చేసి క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికీ ముందుస్తు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మంత్రిని అయ్యాయని, మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అధికారికంగా నియోజవర్గంలో



చేపట్టిన కార్యక్రమంలో ఇది తొలిది కావడం అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ముందుస్తు వేడుకల నిర్వహణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసుకుని నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై విశ్వాసం ఉంచి మంత్రిగా తనకు అవకాశం ఇచ్చారని, తనకు కేటాయించిన శాఖలకు వన్నె తెస్తానని, ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే అన్నట్లుగా తన తొలి ప్రాధాన్యత నియోజకవర్గ అభివృద్ధికేనన్నారు. గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో క్రిస్టియన్ కాలనీలో అనేక అభివృద్ధి పనులు నిర్వ హించా నని, ఆలయాలు, మసీదలు, స్మశాన వాటికలు, కమ్యూనిటీ హాళ్లకు సుమారు రూ. 400 కోట్లుతో అనేక పనులు చేపట్టి వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. కలెక్టర్, బల్దియా కమిషనర్‌ల సహకారంతో తూర్పు నియోజక వర్గాన్ని ముందుకు తీసుకెళ్తానని అన్నారు. అంతే కాకుండా ఫాదర్లు, అర్చకులు, ఇమామ్‌లకు గౌరవ వేతనాలు పెంచాలనే అంశాన్ని మ్యానిఫేస్టోలో చేర్చడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా రూ 12వేలు అందిచేలా త్వరంలో నిర్ణయం తీసు కుంటామని తెలిపారు. వరంగల్ (తూర్పు) నియోజక వర్గంలో మైనార్టీలు మధ్య ముందస్తుగా



వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఫాదర్లు నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో మంత్రితో పాటు పాల్గొన్న వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రజలకు ముం దస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, గుండేటి నరేందర్, పోశాల పద్మ, పల్లం పద్మ, మరుపల్ల రవి, గుండు చందన, నోడల్ అధికారి కృష్ణారెడ్డి, ఎమ్మార్వోలు ఇక్బాల్, నాగేశ్వరరావులతో పాటు వివిధ చర్చిలకు చెందిన ఫాదర్‌లు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు ఆదర్శనీయం

### - ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

క్రీస్తు బోధనలు ఆదర్శనీయమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా శనివారం జనగామ పట్టణంలోని వడ్లకొండ రోడ్డులోగల ఎస్సాఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ కేక్ కట్‌చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక శాతం క్రైస్తవ మతం ఉందని, శాంతి సమాధానాలు, సమానత్వాలకు నిదర్శనమన్నారు. నియోజకవర్గ పరిధిలో పేద క్రైస్తవులు క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని ప్రభుత్వం తరుపున కానుకలను పంపిణీ చేశారు. క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈసందర్భంగా క్రైస్తవులందరికి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ శాంతి సమాధానాలకు సమానత్వాలకు మనుషులకు మనుషులు తోడుగా ఉండేందుకు క్రీస్తు బోధనలు ఉపయోగపడుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రిస్మస్ పండుగ కానుకల పంపిణీ, విందుభోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, తద్వారా పేద క్రైస్తవులకు ఎంతో ఉపయోగకరంగ ఉంటుందన్నారు. పట్టణంలోని క్రైస్తవుల సమాధులకోసం స్థల సేకరణ, కమ్యునిటిహాల్ నిర్మాణంకోసం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. జనగామ పట్టణంలోని గాయత్రి గార్డెన్‌లో ప్రభుత్వం తరుపున నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడియం



శ్రీహరిలు క్రిస్మస్ వేడుకలలో పాల్గొని క్రైస్తవులకు కానుకలు పంపిణీచేసి విందుభోజనాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సయ్యద్ ఇస్మాయిల్, డీపీవో వినోద్‌కుమార్, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీపీవో రంగాచారి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, క్రైస్తవసంఘాల ఫాస్టర్లు, ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ

### మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం

### ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన కొండా సురేఖ

*ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్*

వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శనివారం వరంగల్ నగరంలోని బట్టల బజార్ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ప్రధాన అర్చకులు అధికారికంగా మంత్రి కొండా సురేఖకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శనం అనంతరం స్వామి వారికి







శేష వస్త్రాలను బహుకరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి ఓటువేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం పెట్టి మంత్రి పదవి ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎండోమెంట్ పరిధిలో రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వ పాలన కొనసాగించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణలోని ప్రముఖ ప్రసిద్ధి గాంచిన ఆలయాల పునర్నిర్మాణం కొనసాగిస్తామని తెలిపారు.




# మంత్రికి శుభాకాంక్షలు తెలిసిన వరంగల్ జిల్లా కలెక్టర్

*ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్*



రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి తొలిసారిగా వరంగల్ జిల్లాకు విచ్చేసిన మంత్రి కొండా సురేఖను హన్మకొండలోని ఆర్ అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేసిన అనంతరం జిల్లాలో వివిధ అభివృద్ధి పనుల పురోగతి,చేపట్టవలసిని కొత్త పనులు తదితర అంశాలపై చర్చించారు.

# కేయూలో ర్యాగింగుకు పాల్పడిన 83మంది విద్యార్థుల సస్పెండ్..!

మొదటి పేజీ తరువాయి :




భాగంగా 83మంది విద్యార్థినిలను వారం రోజుల పాటు మొదటి హెచ్చరికగా హాస్టల్‌నుంచి సస్పెండ్ చేశారు. భవిష్యత్‌లో ఎవరైనా నిబంధనలు అతిక్రమించి ర్యాగింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు తప్పవని రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివా సరావు వెల్లడించారు. కార్యక్రమంలో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహాచారి, హాస్టల్ సంచాలకులు ఆచార్య వై.వెంకయ్య, డాక్టర్ సుచరిత పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర ద్వారం నుంచి స్వామివారి తొలిత దర్శనం

### ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ గందె కల్పన నవీన్

*ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్*



ముక్కోటి దేవతలు ఒక్కటై శ్రీహరిని పూజించే వైకుంఠ ఏకాదశిని పురస్క రించు కుని వరంగల్ నగరం లోని బట్టల బజార్ ప్రాంతంలో ప్రముఖ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆల యంలో ఆధ్యా త్మికవేత్త, 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ తొలి దర్శనం చేసుకున్నారు. ప్రా:త కాలంలో ఉత్తర ద్వారం నుంచి స్వామిని తొలుత దర్శనం చేసుకుని విశిష్ట పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు, వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించడంతో పాటు స్వామి వారి శేష వస్త్రాలను బహుకరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# జనగామ వార్త

## జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి మరణం తీరని లోటు

### -జడ్పీ సమావేశంలో సంతాపం తెలిపిన ఎమ్మెల్యేలు

*జనగామ టౌన్, డిసెంబరు 23 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం వైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా జనగామ, పాలకుర్తి ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, యశస్వినిరెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మార్ పింకేశ్‌కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మరణం తీరని లోటు అని, ఆయన మృతికి తన ప్రగాఢ సంతాపం తెలియచేశారు. అదేవిధంగా ఆయన కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, అధికారులు పాగాల సంపత్‌రెడ్డి మృతికి సంతాప సూచికంగా ఆయనతో ఉన్న అనుబంధం గురించి మాట్లాడి సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, జిల్లా అధికారులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, అన్నివిభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలను అందరూ గౌరవించాలి

*రఘునాథపల్లి, డిసెంబరు 23 ప్రభాతవార్త :*

మాజీ ప్రధానమంత్రి చౌదరి చరణ్‌సింగ్ జయంతి సందర్భంగా మండలంలోని వెల్ది గ్రామంలో జాతీయ రైతు దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో సభ నిర్వహించి సర్పంచ్ కొయ్యడ మల్లేశ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యలయం వద్ద రైతు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1902, డిసెంబరు 23న రైతుకుటుంబంలో జన్మించిన చరణ్‌సింగ్ న్యాయవాద పట్టా పొందినా రైతు పక్షాన నిరంతరం శ్రమించిన రైతుపక్షపాతి అని, 1938లోనే రైతులు పండించిన ఉత్పత్తులను అమ్ముకోవడానికి మార్కెట్ యార్డుల ప్రారంభోత్సవం కావడానికి ప్రధాన నాయకులు అని కొనియాడారు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి కౌలుదారి చట్టానిన సాధించిన నాయకుడు, రైతులకు బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇచ్చేలా చేసిన నాయకులు అని అందుకే ప్రతీ రైతు ఆయన జయంతి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతీ గ్రామంలో పాడిపంట అభివృద్ధి చెందినప్పుడే రైతు అభివృద్ధి చెందుతారన్నారు. రైతు అభివృదినద చెందినప్పుడే దేశం పురోగతి సాధిస్తుందన్నారు. అనంతరం గ్రామంలోని 70మంది రైతులను ఘనంగా శాలువాలు కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్‌రెడ్డి, గోనె సుధాకర్‌రెడ్డి, ఆరెళ్ల మురళి, సత్తయ్య, యాదగిరి, బుచ్చిరెడ్డి, సుధాకర్, ఆశయ, మహాత్మా, రామాంజనేయులు, యాదగిరి, రమేష్, ప్రతాప్‌రెడినడ, సత్తయ్య, లక్ష్మీనారాయణ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ ఛాంబర్‌లో ఎమ్మెల్యే పల్లా నిరసన..!

- తనకు ఆహ్వానం పంపి కొమ్మూరితో మరోచోట పంపిణీ కార్యక్రమం..!!
- ఎలా నిర్వహిస్తారంటూ ఆగ్రహం
- ఆదేశాలు ఉంటే చూపించాలంటూ కలెక్టర్‌ను నిలదీసిన పల్లా



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

క్రిస్మస్ పండుగ సందర్భంగా గిఫ్ట్‌ల పంపిణీలో ప్రోటోకాల్ పాటించడం లేదంటూ కలెక్టర్ ఛాంబర్‌లో శనివారం జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నిరసన చేపట్టారు. తనకు ఆహ్వానం పంపించి ఓడిపోయిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో మరోచోట పంపిణీ కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ నేతతో గిఫ్ట్‌లు పంపిణీ చేసేలా ఆదేశాలు ఉంటూ చూపించాలంటూ పల్లా కలెక్టర్ శివలింగయ్యను నిలదీశారు. ఈసందర్భంగా పట్టు విడువని విక్రమార్కుడిలా అరగంటసేపు కలెక్టర్ వర్సెస్ పల్లా వార్ కొనసాగించారు. ఎట్టకేలకు కలెక్టర్‌తో కలిసి గిఫ్ట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం పేద ప్రజలకే దుస్తులు ఖచ్చితంగా పంపిణీ చేయాలని కోరారని, కాంగ్రెస్ ఓడిపోయిన అభ్యర్థికి లోబడి మంత్రి వస్తున్నారని మాయమాటలు చెప్పారని చివరకు ప్రోటోకాల్ లేకుండా పేద ప్రజలకు అందాల్సిన మొత్తం 950గిఫ్ట్ ప్యాకెట్లను అధికారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు ఔర్ ఔర్ అనుకుంటు కాంగ్రెస్ కార్యకర్తలకే పంచుకున్నారని పల్లా ఆరోపించారు. ఇక్కడికి వచ్చిన వారు కార్యకర్తలు కాదు ప్రజా ప్రతినిధులతో కలిసి వచ్చామని, కాంగ్రెస్ వాళ్లు పేద ప్రజలకు ఇవ్వాలనుకుంటే తమ పార్టీ కార్యాలయం వద్ద ఇవ్వొచ్చని తెలిపారు. కలెక్టర్ ఎస్ఆర్ గార్డెన్‌లో కార్యక్రమం ఉందని రెండురోజుల ముందు సమాచారం అందించారని, ప్రోటోకాల్ ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకుంటాం అన్నారు. ఈసంఘటనను అసెంబ్లీ స్పీకర్, చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకవెళ్తానని పల్లా తెలిపారు. కలెక్టర్‌తో ప్రశాంతంగా మాట్లాడుతుంటే పోలీసులు జులుం చూయించబోయారని వాపోయారు. పోలీసులకు ఒక్కటే చెబుతున్నామని దొంగలకు సద్దులు మోయకండి అని, మా మీద జులుం చూపిస్తున్నారని, రూల్స్ ప్రకారం అధికారులు పనిచేయాలని పల్లా కోరారు. తెలంగాణ పార్టీ ఉద్యమ పార్టీ అని ఎవరికి భయపడని పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### - దుస్తులను పంపిణీచేసిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

*జనగామ టౌన్, డిసెంబరు 23 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని గాయత్రి గార్డెన్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరై వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం క్రిస్టియన్ మతపెద్దలు, ఫ్టాసర్లు, బిషప్ ఫాస్టర్ నల్ల జాన్ అధ్యక్షతన దుస్తులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత సామరస్యం, శాంతి వెల్లివిరియాలన్నారు. ప్రతీ ఒక్కరు ఆత్మగౌరవంతో బతకాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్ష అని తెలిపారు. ఇందుకోసం అన్ని మతాల పండుగలను ప్రభుత్వ పండుగలుగానే గుర్తిస్తామని తెలిపారు. క్రైస్తవుల అభివృద్ధికి, అభ్యున్నతికి కృషిచేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, మాజీ వైస్‌చైర్మన్ కంచరాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, సుంకరి శ్రీనివాస్‌రెడినడ, వంగాల మల్లారెడ్డి, జక్కుల వేణుమాధవ్, మేడ శ్రీనివాస్, గంగం నర్సింహారెడ్డి, నర్సిరెడ్డి, వంగాల కళ్యాణి, సుంకరి నిర్మల, వెంకటరెడ్డి, శ్రీధర్, గుండా శ్రీలత, శ్రీధర్‌రెడ్డి, రెవ. ఎన్. నల్లజాన్, రెవ. సిహెచ్. ప్రభాకర్, రెవ. ఎ. సామ్యూల్ కరుణాకర్, రెవ. కె. మోజెస్ కుమార్, రెవ. కె. సంజీవ్‌కుమార్, రెవ. జి. నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను ఆకిస్మకంగా తనిఖీచేసిన ఏసీపీ

*రఘునాథపల్లి, డిసెంబరు 23 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండల పోలీస్‌స్టేషన్‌ను శనివారం సాయంత్రం స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ ఎస్. శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఏసీపీ స్టేషన్‌లోని రికార్డులను, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను స్థానిక ఎస్ఐ రఘుపతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫర్యాదులను పరిశీలించి ప్రజలకు న్యాయం చేసి ప్రజలకు పోలీసు వ్యవస్థపై పూరినత నమ్మకం కలిగించేలా చేయాలని ఏసీపీ తెలిపారు. ఈ తనిఖీలో జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది శ్రీనివాస్, నర్సయ్య, వేణు, నవీన్, వీరేందర్ పాల్గొన్నారు.

## ఉత్తర ద్వార దర్శనమిచ్చిన శ్రీకృష్ణ పరమాత్మ

*తరిగొప్పుల, డిసెంబరు 23 ప్రభాతవార్త :*



ధనుర్మాసం శుక్లపక్షంలో వచ్చే ముక్కోటి ఏకాదశి పర్వదినాన మండలకేంద్రంలోని అన్ని ఆలయాలు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక శ్రీకృష్ణ గీతామందిరం నందు వైకుంఠ ఏకాదశి, గీతా జయంతి సందర్భంగా ఉదయం నుంచి అభిషేకాలు, పూజలు, భగవద్గీత పారాయణం నిర్వహించిన అనంతరం ఉదయం 9గంటలకు హరే రామ సంకీర్తన ప్రారంభించి రాత్రి 9గంటల వరకు రామ నామ సంకీర్తనను అర్చకులు, భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకోవడం ఎన్నో జన్మల పుణ్యంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు కృష్ణానంద, నాగబండి బలరాములు, పుప్పాల గట్టుమల్లు, కౌడ లక్ష్మీనారాయణ, ఏదునూరి మల్లయ్య, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా

*జనగామ, డిసెంబరు 23 ప్రభాతవార్త :*



జనగామ నియోజకవర్గం నర్మెట రోడ్డువైపున మెయిన్‌రోడ్డు నుంచి ఎర్రగొల్లపహాడ్ గ్రామం వరకు దాదాపు మూడుకిలోమీటర్ల మేర బీటీ రోడ్డు పనులను గత ప్రభుత్వంలో రూ. 90లక్షల నిధులు మంజూరు చేయగా శనివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలోనే రోడ్డు పనులు ప్రారంభించే సమయంలో ఎన్నికల నిర్వహణ కారణంతో పనులు ఆగిపోవడం జరిగిందన్నారు. అనంతరం త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి అక్షింతలు వితరణకు సిద్ధం



**నల్లబెల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

శ్రీరామజన్మభూమి శ్రీరామ తీర్థక్షేత్ర పూజిత అక్షితలను గ్రామాలలో వితరణకు సిద్ధం చేసినట్లు తీర్థ క్షేత్ర సభ్యుడు, విశ్వహిందుపరిషత్ ప్రధాన కార్యదర్శి చందర్‌బాబు, విజ్ఞేష్‌జి పేర్కొన్నారు. ఇటీవల అయోధ్యనగరం నుండి శ్రీరామజన్మ భూమి శ్రీరామ పూజిత అక్షితలు నల్లబెల్లి మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయానికి చేరుకోవడంతో ఈ అక్షితలను వితరణ చేసేందుకు విశ్వహిందు పరిషత్ అక్షితల వితరణ సభ్యులు శనివారం భక్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 1వ తేది నుండి 15వ తేది వరకు హిందు భక్తబాందవులు స్వస్వేతుగా ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి ఈ అక్షితలు చేరేవిధంగా చూడాలని వారు సూచించారు. ప్రతి ఇంటికి సుమారు పది నుండి 20 గ్రామాల అక్షితలు అందజేయడంతో పాటు గ్రామాలలోని స్వామివారి అక్షితలను ఊరేగింపుగా భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని వారు సూచించారు. జనవరి 22న అయోధ్యలోని రామ జన్మభూమిలో నిర్మిస్తున్న నూతన మందిరంలో శ్రీబాలరాముని నూతన విగ్రహప్రతిష్ట జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ సమయంలో మన దగ్గరలో ఉన్న దేవాలయాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు శ్రీరామభజన సంకీర్తనలు రామదండకం, శ్రీరామ కథను ఆలపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మినుముల రాజు, తీర్థ ట్రస్టు ప్రతినిధులు, స్థానిక దేవాలయాల పూజారులు కొండా కృష్ణస్వామి, శ్రీనివాసశర్మస్వామి, భక్తమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# డిజిటల్ మార్కెటింగ్‌లో నియంత్రణ అవగాహన మరింత పెరగాలి



**నెక్కొండ, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో అందుబాటులోకి వచ్చిన ఇంటర్నెట్ సేవలు, మొబైల్‌ఫోన్ల వినియోగంతో వ్యాపార వాణిజ్య రంగాల్లో డిజిటల్ మార్కెటింగ్ శకం నడుస్తోందని, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా దీనిపై ప్రభుత్వ నియంత్రణ మరింత పెరగాలని వినియోగదారుల సమన్వయ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజిలెన్స్ కమిటీ సభ్యులు బూరుగపల్లి శ్రావణ్‌కుమార్, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్‌లో కోరారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాలను పురస్కరించుకొని డీసీఐసీ, సీసీసీ రూపొందించిన వినియోగదారుల చైతన్య అవగాహన కరపత్రాలను జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్‌లతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాజా గణంకాల ప్రకారం ప్రపంచ మార్కెట్లో డిజిటల్ వ్యాపారం 51 శాతానికి చేరుకున్నదన్నారు. ఆన్‌లైన్లో వ్యాపారము విపరీతంగా పెరగడంతో వినియోగదారులకు ఎంపిక, లభ్యత ధరల తగ్గుదల లాంటి అవకాశాలు పెరిగాయని, అదే సమయంలో వినియోగదారులకు సవాళ్లు కూడా ఎదురవుతున్నాయన్నారు. ఈ సమస్యను గుర్తించి కేంద్ర ప్రభుత్వం వినియోగదారుల రక్షణ కొరకై చట్ట సవరణ తెచ్చిందని ఆనైన్ వ్యాపారంలోనూ నష్టపోయిన వినియోగదారులు వినియోగదారుల కమీషర్లను ఆశ్రయించేలా మార్పులు తెచ్చారన్నారు. దీని వల్ల అవగాహన వివిధ స్థాయిలో పెరగాల్సిల ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు దామోదర్, ఈగ సత్యనారాయణ, వినియోగదారుల సంఘం జిల్లా కార్యదర్శులు వసంత, డేవిడ్, వెంకన్న, ఏఎస్‌వో ఫైసల్, హుస్సేన్, సివిల్ సప్లై డీఎం సంధ్యారాణి, డీటీలు సంధ్యారాణి స్వప్న, ఫుడ్ అధికారి కృష్ణమూర్తి, గ్యాస్, రేష్, అయిల్, కార్పొరేషన్ల ప్రతినిధులు, వెంకటనారాయణ, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజ్‌డమ్ హైస్కూల్‌లో ఘనంగా జరిగిన స్వయం పరిపాలన వినోత్సవ వేడుకలు



**నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుటకు,సృజనాత్మక శక్తిని వెలికితీయుటలో భాగంగా విజ్‌డమ్ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి ఆ వృత్తిలోని మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ బోధనా పద్ధతులు, మెలుకువల్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిగా అఫ్రా హర్మెన్, మండల విద్యాశాఖాధికారిగా వర్షిత రెడ్డి, కరస్పాండెంట్‌గా మనస్విని, ప్రిన్సిపాల్‌గా హారిక, అకాడమిక్ అడ్వైజర్‌గా సహస్ర, వైస్ ప్రిన్సిపాల్‌గా రాకేష్‌లతో పాటు 140 మంది విద్యార్థులు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులుగా, పిఈటి మరియు ఇతర భోదనేతర సిబ్బందిగా మారి వ్యవహరించిన తీరు పలువురిని ఆకటుకుంది. బోధనలోని మాధుర్యాన్ని తాము ఆస్వాదించినట్లు పలువురు విద్యార్థులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమీక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ఫ్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీమ్ సుల్తానా, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అధికారంలో ఆర్టీసి విలీన ప్రక్రియ ఎందుకు చేపట్టలేదు...?

## -నర్సంపేట డిపో సెక్రటరీ గొలనకొండ వేణు



**నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

అధికారంలో ఉండగా ఆర్టీసి ప్రభుత్వ విలీన ప్రక్రియ పూర్తి చేయకుండా ఆర్టీసి ఉద్యోగులను మోసం చేయడమే కాకుండా ఇప్పుడు అసెంబ్లీలో మాజీ మంత్రి హరీష్‌రావు ఆర్టీసి విలీన ప్రక్రియను ప్రస్థావించడం సిగ్గుచేటని ఆర్టీసి తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్(టీజేఎంయు) నర్సంపేట డిపో సెక్రటరి గొలనకొండ వేణు తీవ్రంగా ఖండించారు. ఒక ప్రకటణ ద్వారా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి లేదని, అధికారదాహంతో అహంకారంతో కేసిఆర్ ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగులను, వారి సంక్షేమాన్ని గాలికొదిలేసిందని, పది సంవత్సరాల కాలంలో హరీష్‌రావు, కేటిఆర్ ఏ ఒక్క రోజు కూడా ఆర్టీసి ఉద్యోగులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కేసిఆర్‌తో ఆర్టీసి ఉద్యోగులదని పేగు బంధమని మునుగోడు ఉప ఎన్నికల్లో కేటిఆర్ డ్రామా ఆడి మాయ మాటలు చెప్పి ఆర్టీసి ఉద్యోగుల ఓట్లతో మునుగోడు ఎన్నికల్లో గెలిచింది వాస్తవం కాదా? అని ఆయన అన్నారు. మునుగోడు ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా ఆర్టీసి ఉద్యోగులకు జీతాలు, పెంచడానికి ఎలక్షన్ కమీషన్ అనుమతి ఇవ్వండని లేఖరాసి, ఫలితాలలో బిఆర్ఎస్ గెలిచిన తర్వాత ఆర్టీసి ఉద్యోగులకు జీతాలేందుకు పెంచలేదని హరీష్‌రావును ప్రశ్నించారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

## -వేకువ జామునుండే దేవాలయాలకు పోటెత్తిన భక్తులు



**నల్లబెల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

దనుర్మాసాన్ని పురస్కరించుకొని శనివారం వైకుంఠఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో ఉన్న దేవాలయాలకు దర్శనార్థం వేకువ జామనుండే భక్తులు పోటెత్తారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఈ ఏకాదశి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీరామచంద్రస్వామి దేవాలయంలో దేవాలయ శాశ్వత దాతలు కొండా లక్ష్మణస్వామి, కృష్ణస్వామి ఉత్తరద్వారాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతో ఆ ద్వారం గుండా భక్తులు దేవాల యంలోకి వెళ్లి సీతారామచంద్రస్వామిని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఆయా గ్రామాల్లో రామలయాలు, ఆంజనేయస్వామి దేవాలయాల్లో భక్తులు ఉత్తర ద్వారం ద్వారా దేవతా మూర్తులను దర్శించుకున్నారు. అనంతరం పూజారులు ప్రసాద వితరణ చేపట్టడంతో పాటు శ్రీహరి సంకీర్తణలు, గోవిందనామాలు, భక్తిపాటలతో భక్తులు నిమగ్నం అయ్యారు. దీంతో నల్లబెల్లి మండలం భక్తి భజనలతో హోరెత్తిపోయింది.




# అక్షర ద స్కూల్‌లో ఘనంగా మిని క్రిస్మస్,వింటర్ సీజన్ సెలబ్రేషన్



**నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

బాలాజీ విద్యాసంస్థలలో భాగమైన అక్షర ద స్కూల్ మరియు బిట్స్ స్కూల్‌లో శనివారం మిని క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా.ఏ.రాజేంద్ర ప్రసాద్ రెడ్డి హాజరై క్రిస్మస్ పండుగగా జరుపుకుంటారని తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతికి చిహ్నామని అన్నారు. విద్యార్థులు ఒకరి పట్ల ఒకరు ప్రేమతో, శాంతియుతంగా మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్మస్ జీవిత చరిత్రను తెలిపే విధంగా స్కిట్ రూపంలో ప్రదర్శించారు. అనంతరం వింటర్ సీజన్ సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వింటర్ సీజన్‌లో ధరించే స్వెటర్స్, మఫ్లర్స్, గ్లౌసులు, సాక్స్ లు, మంకీ క్యాప్స్ వేసుకొని వచ్చారు. శీతాకాలంలో అందరూ సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని అందుకు గాను చలికాలంలో స్వెటర్స్ మఫ్లర్స్ గ్లౌసులు, సాక్స్ లు తప్పని సరిగా ధరించాలని చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డాక్టర్ వనజ, సెక్రెటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, ఎవో సురేష్, బాలాజీ టెక్నో ప్రిన్సిపాల్ పి.రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, బిట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.జ్యోతి, బాలాజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ క్యారెల్స్ వేడుకలు



**చెన్నారావుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

మండలంలోని చెన్నారావుపేట రాజీవ్‌నగర్ కాలనీ, ఖాదర్‌పేట, గురిజాల గ్రామాలలో సీఎస్‌ఐ చర్చి ఫాదర్ రెవ.ఇ.సహోదర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యేసు క్రీస్తు జన్మదిన పాటలు పాడుతూ గ్రామ వీధులలో తిరుగుతూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ వీధులలో క్యాండిల్స్ వెలిగించి క్రిస్మస్ సందేశంను ప్రజలకు అందించారు. నృత్యాలు చేస్తూ, పాటలు పడుతూ ఉత్సాహంగా క్యారెల్స్ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్‌గౌడ్, పాస్ట్రేట్ సెక్రటరి గోపు శ్రీనివాస్‌రెడ్డి, ట్రెజరర్ బండారి బిక్షపతి, మిషన్ అండ్ ఇవాంజలీజమ్ సెక్రటరి గట్ల రవీందర్, దొంతి సాయిలు, యూత్ సెక్రటరి గట్ల హోనక్, ట్రజరర్ శంకేసి రంజిత్, స్త్రీల మేత్రి సెక్రటరి గాండ్ల మంజుల, ట్రేజరర్ ఆకుల సుభాషిని, మర్రి రమేష్, సాంబయ్య, గాండ్ల అరుణ్, ఉదయ్‌పాల్, గౌతమ్, జన్ను రవి, కందిక సునిల్, బర్ల దేవదాసు, పృద్విరాజ్, పవన్, ప్రవీణ్, యాకయ్య, ఏలియా శ్రీనివాస్, శోభన్, సుమలత, కమలమ్మ, బర్ల అరుణ, స్వామి, నవీన్, పూర్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

వైకుంట ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కలియుగ ప్రత్యేక దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శాలిని రెడ్డి, కుమారుడు దొంతి అవియుక్త్ రెడ్డి, కుమార్తె దొంతి అనన్య రెడ్డి కుటుంబ సమేతంగా శనివారం వేకువ జామున దర్శించుకోని ప్రత్యేక పూజలను నిర్వహించిన సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో పాటు నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరూ అష్టఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో విరజిల్లాలని తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకోవడం జరిగిందని అన్నారు.

# దేవుడిపై రాజకీయం చేయడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం

**రాజకీయంగా ఎటువంటి విమర్శలకైనా నేను సిద్ధం**

**ఆలయం ఒక వ్యక్తిది కాదు**

**ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇస్తాం**

**భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి**

*భూపాలపల్లి, డిసెంబర్23, ప్రభాతవార్త*

దేవుడిపై రాజకీయం చేయడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని, లోక కళ్యాణం కోసం మంజూర్‌నగర్‌లో నిర్మించిన ఆలయం విషయంలో రాద్ధాంతం చేయటం ఏంటని భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు ఆలయం ఆవరణలో నిర్మాణంలో ఉన్న పనులను మీడియా మిత్రులకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ నాడు ఎంతో కన్నులపండుగగా నిర్మించిన ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మంత్రులు, ఎంఎల్ఎలు, అధికారులు, భక్తులు పాల్గొనటం జరిగిందని, ఆలయ నిర్మాణంతో పాటు ఆలయ ఆవరణలో పూజారులకు, ఆస్థాన సిబ్బందికి, స్వామి వారి వంట మనుషులకు నిత్యం స్వామి వారి సేవలకు కావాల్సిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్నికలు అయిపోగానే ఎటువంటి నిర్మాణాలు చేపట్టలేదని, వ్యక్తిగత కక్ష్యలతో దేవాలయం పట్ల రాజకీయం చేయటం దురదృష్టకరమని అన్నారు. అధికారులు కూడా ఎటువంటి సమాచారం లేకుండా అక్రమ కట్టడాలు అనటం చాలా భాదాకరమని, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నాది అనుకోవటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఒక వ్యక్తికి సంబందించిన ఆలయం కాదని, వ్యవస్థ కోసం, లోక కళ్యాణం కోసం భూపాలపల్లి ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తూ నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. రాజకీయంగా ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కోవటానికి నేను సిద్దంగా ఉన్నామని, తప్పకుండా ప్రజాక్షేత్రంలో నిలబడతా, ప్రజల తరపునా పోరాడుతా అని స్పష్టం చేశారు. ఇచ్చిన నోటీసులకు తప్పకుండా సమాదానం ఇస్తామని మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, ఇతర ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

*భూపాలపల్లి, డిసెంబర్23, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్ శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శనివారం వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి పర్వదినంను పురస్కరించుకోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు ఆలయంకు తరలివచ్చి అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని తరించారు. భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ ఛైర్ పర్సన్, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆలయంలో స్వామి వారిని ఉత్తరం ద్వారం నుండి వచ్చి దర్శించుకున్నారు. ఆలయంకు వచ్చిన భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందజేశారు.

## భూపాలపల్లి ఏరియా ఉత్తమ అధికారిగా ఉమామహేశ్వర్‌రావు

*భూపాలపల్లి, డిసెంబర్23, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా ఉత్తమ అధికారిగా కేటికే ఓసీపీ 03లో డిప్యూటి మేనేజర్‌గా పనిచేస్తున్న ఉమామహేశ్వర్‌రావు ఎంపికయ్యారు. ప్రతి ఏటా మాదిరిగా సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఉత్తమ అధికారిగి ఎంపిక చేయటం జరుగుతున్నది. ఇందులో భాగంగా కేటికే ఓసీపీ 03 డిప్యూటి మేనేజర్‌గా పనిచేస్తున్న ఉమామహేశ్వర్‌రావును యాజమాన్యం ఎంపిక చేయగా శనివారం పట్టణంలో జరిగే కార్యక్రమంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు చేతుల మీదుగా సన్మానం చేశారు. ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన ఉమామహేశ్వర్‌రావును తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యవర్గం అభినందనలు తెలిపారు.

## సింగరేణి ఎన్నికలపై శిక్షణ కార్యక్రమం

*భూపాలపల్లి, డిసెంబర్23, ప్రభాతవార్త*

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల విషయంలో శనివారం ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ఎన్నికల నిర్వహణ విషయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ మంజూర్‌నగర్‌లోని ఇల్లందు క్లబ్‌లో నిర్వహించగా పర్యవేక్షకులుగా అడిషినల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం లేబర్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారి శంకర్ బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్సుల నిర్వహించాల్సిన పద్దతులపై వివరించారు. ఈ శిక్షణకు 80 మంది హాజరు కాగా ఓట్ల లెక్కింపు విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమలో కో ఆర్డినేటర్ అజ్మీర తుకారాం డిజిఎం పర్సనల్ వ్యవహరించగా డివైపీఎంలు క్రాంతికుమార్, శ్యాంప్రసాద్, ఎస్ సాదన్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది సంజీవరావు, రవి, ప్రణయ్, సాగర్ పాల్గొన్నారు.



# సింగరేణిలో ఏఐటియుసి గెలిస్తేనే సంస్థ మనుగడ

*భూపాలపల్లి, డిసెంబర్23, ప్రభాతవార్త*

సింగరేణిలో నిరంతరం కార్మికుల పక్షాన పోరాడే ఎర్రజండా సంఘం ఏఐటియుసి గెలిస్తేనే సింగరేణి సంస్థ 10 కాలాల పాటు మనుగడ ఉంటుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో శనివారం ఫిట్ సెక్రటరి దోర్నాల తిరుపతి ఆద్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించగా రమేష్ మాట్లాడారు. సర్కార్ సంఘాలు సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలను ఆపటం కోసం అనేక కుట్రలు చేసినా షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరిగేలా కోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. గతంలో అనేక కార్మిక చట్టాలను కామ్రెడ్ కోంరయ్య ఆద్వర్యంలో సాధించిన ఘనత ఏఐటియుసిదే అని, రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించగానే సింగరేణిలో బొగ్గు తీసే పనిని కార్మికులే చేసే విధంగా, కార్మికులకు సొంతింటి



కల నెరవేర్చే భాద్యత ఏఐటియుసి తీసుకుంటుందన్నారు. కోలిండియా మాదిరిగా పెర్క్స్‌పై ఇన్‌కం టాక్స్ తగ్గించే విధంగా, కార్మికుల పిల్లలకు కార్పోరేట్ విద్యను అందించటం కోసం సింగరేణి పాఠశాలలను బలోపేతం చేస్తామన్నారు. సింగరేణి మనుగడ సాధించాలంటే కొత్త బావులు రావల్సిన అవసరం ఉందని, ఇందుకోసం పోరాటం చేస్తామని ప్రకటించారు. గతంలోనే ఎంతో మంది నాయకులు సింగరేణి కార్మికుల హక్కుల కోసం అమరులయ్యారని వారి ఆశయ సాధనతో కార్మిక సమస్యలపై నిరంతరం పోరాట కార్యక్రమాలను చేపడతామని వెల్లడించారు. ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కార్మికులను ఈ సందర్భంగా రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ సహాయ కార్యదర్శి జి శ్రీనివాస్, నారాయణ, నాయకులు రవికుమార్, ఎండి పాషా, బోగ రమేష్, జి తిరుపతి, మల్లిఖార్జునరావు, వీరన్న, పి నారాయణమూర్తి, తిరుపతిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఆంజనేయులునాయక్, నాగేంద్రబాబు, రాజు, కొండపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదరహిత సింగరేణి కోసం కృషి చేయాలి

**ఘనంగా సింగరేణి ఆవిర్భావ వేడుకలు**

*భూపాలపల్లి, డిసెంబర్23, ప్రభాతవార్త*

ప్రమాదరహిత సింగరేణిగా సింగరేణి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు కోరారు. భూపాలపల్లి ఏరియాలో 134వ సింగరేణి ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని జీఎం కార్యాలయంలో జాతీయ పతాకంను జీఎం బళ్లారి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం బిఆర్‌అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను జీఎం బళ్లారి శ్రీనివాసరావు, సేవా అధ్యక్షురాలు బళ్లారి మాదవి శ్రీనివాసరావులు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని సింగరేణి కార్మిక కుటుంబాలకు, సింగరేణి ఉద్యోగులకు, యూనియన్ ప్రతినిధులు, ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ సింగరేణిలో అంకితభావంతో పనిచేస్తూ, రక్షణతో పనిచేస్తూ



ప్రమాద రహిత సింగరేణిగా మార్చుటకు కృషి చేయాలన్నారు. నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సూచించారు. సింగరేణిలో సంఘటితంగా పనిచేయటం వలన సంస్థ అభివృద్ది దిశగా పయనిస్తుందని, ప్రతి ఏటా మాదిరిగా ఉద్యోగులకు లాభాల వాటాను గత ఏడాది 32 శాతం చెల్లించటం జరిగిందని వెల్లడించారు. 135 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ ప్రస్తుతం 22 అండర్‌గ్రౌండ్, 18 ఓపెన్‌కాస్టు గనులతో సుమారు 42 వేల మంది ఉద్యోగులతో దక్షిణాది రాష్ట్రాల్లో ముందంజలో ఉందన్నారు. గత ఏడాది రికార్డులను తిరగరాస్తూ ప్రణాళిక బద్దంగా కృషి చేస్తూ డిమాండ్‌కు తగ్గ బొగ్గును అందించుటకు, సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ ఆర్ధిక సంవత్సరంలో ఇప్పటి వరకు 52 మిలియన్ టన్నులు ఉత్పత్తి లక్ష్యం కాగా 48 మిలియన్ టన్నులను సాధించి 92 శాతం సాధించామని, భూపాలపల్లి ఏరియాలో సైతం 64 శాతం ఉత్పత్తి చేయటం జరిగిందని అన్నారు. భూపాలపల్లి ఏరియాలో 35 సంవత్సరాల నుండి బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను నిరాటంకగా చేపడుతున్నామని, రానున్న రోజులలో మరిన్ని గనులను చేపట్టడం ద్వారా నిక్షిప్తమైన బొగ్గును వెలికితీయటం జరుగుతుందని వెల్లడించారు. సాయంత్రం పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ అధికారులను సన్మానం చేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు జోతి, టి వెంకట్రామిరెడ్డి, అజ్మీర తుకారాం, కవీంద్ర, రవికుమార్, రామక్రిష్ణారెడ్డి, కుమారస్వామి, సీజే సురేఖ, జి రాజు, క్రాంతికుమార్, శ్యాంప్రసాద్, రవికుమార్, సేవా సభ్యులు హాజరయ్యారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ వార్డును ఏర్పాటు చేయాలి



మహబూబాబాద్,డిసెంబర్23,ప్రభాతవార్త

జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ వార్డును ఏర్పాటు చేయాలని కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ జెడ్ చూంగ్తు, మిషన్ డైరెక్టర్ ఎన్‌హెచ్‌ఎం ఆర్‌వి కర్ణన్‌లు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీయోడి కాన్ఫరెన్స్‌లో వారు మాట్లాడుతూ ఎమర్జెన్సీ మెడిసిన్స్, ఆక్సిజన్ సిలిండర్స్, ఆర్‌టిపిసిఆర్ టెస్ట్‌కు సంబందించి, ర్యాపిడ్ టెస్ట్‌కు సంబందించిన కిట్స్ అన్ని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా కరోనా లక్ష్యణాలు, సాధారణ జ్వరం, ముక్కుకారడం,ఒళ్లునొప్పులు, దగ్గు, గొంతులో నొప్పి తదితర లక్షణాలు ఉంటే వెంటనే ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులను సంప్రదించాలని ప్రజలందరికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఉన్న వైద్యాధికారులు, ఆశాలు, ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి అంబరీష, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైద్యవిధాన పరిషత్ సూపరింటెండెంట్ వెంకట్రాములు, డిప్యూటి డియంహెచ్‌వో మురళిధర్, ప్రొగ్రామ్ ఆఫీసర్ బిందుశ్రీ, డాక్టర్ నాగేశ్వర్‌రావు, విజయకుమార్, శ్రావణ్‌కుమార్, డిపిఓ రుక్ముద్దిన్, సామిత్, కె.వి రాజు, హెల్త్ ఎడ్యుకేటర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఉత్తరద్వారం ద్వారా స్వామివారి దర్శనం



గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:

ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదినాన్ని మండల ప్రజలు వివిధ ఆలయాలలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలతో ఘనంగా నిర్వహించారు. శనివారం ఏకాదశి రోజున ఆలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీవెంకటేశ్వస్వామి, శివాలయం, శ్రీలక్ష్మీసమేత లక్ష్మీనారాయణ స్వామి, మర్రిగూడెం శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయాలలో ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు, రామాయణం రామాచార్యులు స్వామి, నంగునూరి ప్రవీణకుమార్‌శర్మ, విష్ణుమూర్తులకు మంత్రోత్సరణలతో మంగళస్నానాలు జరిపించి, తులసి మాలలతో వైభవంగా అలంకరించారు. ఆలయాల్లో ఉత్తర ద్వారం తెరవడంతో భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే మార్గం మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుందని, విష్ణుమూర్తి దక్షిణా యనంలో శయనించి ముక్కోటి ఏకాదశిన ఉత్తర ధిశగామేల్కొంటు భక్తులకు ఉత్తరద్వారా దర్శనం ఇస్తారని, శ్రీమహ విష్ణునకు ప్రీతికరమైన రోజు ఏకాదశి ఎంతో శుభదినంగా చెప్పుకోవచ్చని అర్చకులు తెలిపారు. ఈకార్యక్రమంలో మేజర్‌సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ పద్మావతి దంపతులు, పర్చూరి కుటుంబరావు, కనకలక్ష్మీ దంపతులు, మాదవరావు దంపతులు, టిటిడి ప్రచారమండలి సభ్యులు మాళోత్ రాములునాయక్ మాణిక్యమ్మ దంపతులు, పుల్లఖండం విద్యాసాగర్ దంపతులు, అధికసంఖ్యలో మహిళా భక్తులు, తదితరులున్నారు.

## 108 పర్యాయములు విష్ణుసహస్ర నామార్చన



గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:

గోదాదేవి సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో స్వామివారికి, అమ్మవారికి భక్తులు 108సార్లు విష్ణుసహస్ర నామార్చన భక్తశ్రద్దలతో ఘనంగా నిర్వహింఆచరు. శనివారం ఏకాదశి ముక్కోటి పర్వధినాన్ని పురష్కరించుకొని కాండూరి లక్ష్మీనారాయణ చార్యులు ఉత్తరద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ప్రముఖులు కమల్‌కుమార్ అగ్రవాల్ దంపతులు సమర్పించిన పూలమాలలతో ఉత్తరద్వారాదర్శన మండపానిక స్వామి, అమ్మవారలను అలంకరించారు. పెంటేల నాగేశ్వరరావు దంపతులు స్వామి, అమ్మవారలకు పట్టువస్త్రాలు సమర్పించగా భక్తజన మండలి జక్కుల పాండురంగారావు, బృందం, భక్తులు 108పర్యాయములు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం భక్తిగా జపించారు. కందునూరి ఉపేందర్ అరుణ దంపతులు పూజాకార్యక్రమంలో భోగం సమర్పించి పులిహోర ప్రసాదం భక్తులకు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో పుల్లఖండం సతీష్‌కుమార్ దంపతులు, పుల్లఖండం విద్యాసాగర్ దంపతులు, కొండ్లే నరసింహారావు దంపతులు, పుల్లఖండం వెణుమాదవ్ కవిత దంపతులు, వేమిశెట్టి శ్రీనివాస్, కవిత దంపతులు, పబ్బిశెట్టి రంగారావు తరంగణి దంపతులు, లింగాల లావణ్య, కరుణమ్మ, భద్రమ్మ, ఎడ్లయాదమ్మ, కందునూరి కవిత, పొట్టబత్తిని విజయలక్ష్మీ, లక్ష్మిశెట్టిసరిత, కాండూరిలక్ష్మీ, కందునూరి గీత, పాల్గొన్నారు.

## దైవచింతనతోనే ప్రశాంతమైన జీవితం

మరిపెడ,డిసెంబర్23,ప్రభాతవార్త

ప్రతి మనిషికి దైవచింతనతోనే ప్రశాంతమైన జీవితం గడుపవచ్చని సాయి మార్కెటింగ్ బుక్స్ డిస్ట్రిబ్యూటర్ సత్తిరెడ్డి అన్నారు. శనివారం అయ్యప్ప ఆలయంలో రేసు సునిత, సత్తిరెడ్డి దంపతులు డి.వెంకన్న స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాములకు మొక్కులు చెల్లించుకొని వారి ఆశీర్వాదం పొంది తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, భక్తులు, పూజారులు, సాయిమార్కెటింగ్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడెంలో తపాల కార్యాలయం ఏర్పాటు

గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:

మండల పరిధి మర్రిగూడెం గ్రామంలో నూతనంగా తపాల కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా తపాల అధికారి రవికుమార్ తెలిపారు. శనివారం సర్పంచ్ భూక్య బుజ్జి, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, వేటవేంకటేశ్వల ఆలయ కమిటి ఛైర్మన్ బాణోత్ అమర్‌చంద్, లకు తపాల అధికారులు సంబదిత ప్రతులు అందజేశారు.అధికారులు తపాలశాఖ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని సూచిస్తు పోస్టల్ సేవలపై అవగాహన కల్పించారు. ఈకార్య క్రమంలో సర్పంచ్ భూక్య బుజ్జి, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, ఆలయఛైర్మన్ బాణోత్ అమర్‌చంద్, మాళోత్ రమేష్, గిరి, భూక్య రాములు, తదితరులున్నారు.

## బిఆర్ఎస్ సభ్యత్వానికి శివాజీచౌహన్ రాజీనామా

గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టి ప్రాథమిక సభ్యత్వానికి రాజినామా చేస్తున్నట్లు ఎంపి మాళోత్ కవిత, పార్టి జిల్లా అద్యక్షులను కోరుతు మూడ్ శివాజీచౌహన్ శనివారం తన రాజీనామా ను విడుదల చేశారు. వ్యక్తిగత కారణముల చేత పార్టి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆమోదించాలని కోరారు. ˇహకరించిన మాజి మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియనాయక్, ఎంపి మాళోత్ కవిత, జడ్పిఛైర్‌పర్సన్ ఆంగోత్ బిందు, మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపిపికి శివాజీచౌహాన్ రాజీనామా

గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:



మండల ప్రజాపరిషత్ అద్యక్షపదవికి రాజీనామా చేస్తున్నట్లు మూడ్ శివాజీచౌహన్ ప్రకటించి అందుకు సంబందించిన రాజీనామా ప్రతిని శనివారం జిల్లా కేంద్రంలోని జడ్పిసఈఓకు అందించారు. ఈసందర్బంగా శివాజీచౌహన్ మాట్లాడుతు మారిన రాజకీయ పరిస్థితులు, నావ్యక్తిగత కారణముల చేత మండల ప్రజాపరిషత్ అద్యక్ష పదవికి రాజీనామా సమర్పిస్తున్నట్లు పదవికి రాజీనామాను ఆమోదించాలని కోరారు.

## అన్ని వర్గాల అభ్యున్నతియే లక్ష్యంగా కృషి

గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:

కాంగ్రేస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతియే లక్ష్యంగా కృషి చేస్తుందని మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, సొసైటి ఛైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ అన్నారు. వర్తక సంఘం భవన్‌లో క్రైస్తవ సహోదరులు, ఫాధర్, ఫాస్టర్ల , ఎస్సై బాణోత్ వెంకన్నతో కలిసి క్రిస్‌మస్ కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా ఆనవాయితీగా వస్తున్న నేపద్యంలో నిరుపేద క్రైస్తవులకు అందించిన దుస్తులను సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎస్సై బాణోత్ వెంకన్న, సొసైటి ఛైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ చేతుల మీదుగా దుస్తులు పంపిణి అందజేశారు. తొలుత ఫాస్టర్లు కొవ్వోత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు క్రిస్‌మస్ వేడుకలను తమ కుటుంబాలతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహాశీల్దార్ సుధాకర్‌నాయక్, ఆర్ఐ స్వప్న, ఫాస్టర్లు పాల్‌జోసెఫ్ ఇసాక్, జాన్‌పాల్ థామస్, తదితరులున్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,డిసెంబర్23,ప్రభాతవార్త

మున్సిపాలిటి కేంద్రంలో శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలను పలు ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటి పరిధిలోని అనంతాద్రి స్వయంబు శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయం, వెంకటేశ్వరస్వామి ఆలయం, రామమందిరం తదితర ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ప్రజలంతా ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు వర్ధిల్లాలని వేడుకున్నారు. భక్తులు ఉదయ నుండే అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## దుస్తుల పంపిణీ



కురవి,డిసెంబర్23,ప్రభాతవార్త

మండలకేంద్రంలోని క్రిస్టియన్‌లకు శనివారంఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ దుస్తులను పంపిణీ చేశారు. కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా అందరు క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని ప్రభుత్వం దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.ఎమ్మెల్యే వెంట నాయకులు నారాయణ రాజేంద్రకుమార్, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, అవిరే మోహన్‌రావు, చిన్న గణేష్, వెంకటరెడ్డి, వీరన్న, శ్రీనివాస్, వీరభద్రంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలి

మరిపెడ, డిసెంబర్23,ప్రభాతవార్త



బిఎస్పి నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని బిఎస్పి జిల్లా కార్యదర్శి ఐనాల పరుశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతూ 8నెలల క్రితం కందికొండ గ్రామానికి చెందిన వడ్డూరి భాగ్యలక్ష్మి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి ప్రసూతి కొసం వస్తే మరిపెడ మున్సిపల్ ఛైర్మన్ గుగులోతు సింధూరకుమారి భర్త డాక్టర్ గుగులోతు రవి ఆపరేషన్ చేయకుండా గంటలకొద్ది ఫొన్ మాట్లాడు తూ నిర్లక్ష్యం చేసిన కారణంగా ఆమె మరణించిందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఖమ్మం-వరంగల్ జాతీయ రాహదారిపై బాదితుల పక్షాన బిఎస్పి, కాంగ్రెస్, సిపియం, ఎంఆర్‌పిఎస్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు భారీఎత్తున రాస్తారోకో, ధర్నా చేసిన సందర్భంగా అప్పటి జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గూడిపూడి నవీన్‌రావు ప్రోత్భలంతో 21మందిపై కేసులు పెట్టారని శిక్షించాల్సిన వైద్యుడిని ముల్కనూరు ఆసుపత్రికి మెడికల్ ఆఫీసర్‌గా తిరిగి నియమించి న్యాయం కోసం ఉద్యమించిన వారిపై కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం, సంబందిత ప్రభుత్వ అధికారులు స్పందించి డాక్టర్ రవిని ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించి 21మందిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షుడు భాషిపంగు మహేందర్, జిల్లా నాయకులు శాగంటి రమేష్, ఎస్.కె తాజుద్దీన్, జినక కృష్ణమూర్తి, దాసరి మహేందర్, స్వామి, వెంకన్న, రంజిత్, వంశీధర్,కృష్ణమోహన్,కవిరాజ్ పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడ్తుంది : ఎమ్మెల్యే మురళీనాయక్

నెల్లికుదురు, డిసెంబర్ 23, ప్రభాతవార్త

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడ్తుంది, ప్రజలకు మేము ఎల్లప్పుడు సేవలకులేమే కానీ పాలకులము కామని స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఇంటీరియల్ బాప్టిస్టు చర్చిలో శనివారం క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి, ఎమ్మెల్యే చేతుల మీదుగా క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళినాయక్ మాట్లాడుతూ.... నా మీద ప్రజలు నమ్మకం, విశ్వాసంతో బారీ మెజారీటితో నియోజకవర్గ ప్రజలు గెలిపించుకున్నారని, మీరు నాపై ఉంచిన బాద్యతను మరువకుండా పనిచేస్తు ముందుకు వెళ్తామన్నారు. ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకరండి, సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తన ఎన్నికలకు ముందు క్రిస్టియన్ సంఘ పెద్దలు మీమ్మల్నీ గెలిపించుకుంటామని హామీ ఇచ్చారని, అదే రీతిలో నాకోసం కష్టపడి గెలిపించుకున్నా వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావు, స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి సభ్యులు పెరుమాండ్ల గుట్టయ్య, ఎంపిడిఓ శేషాద్రీ, డిప్యుటి తహశీల్దార్ తరంగిణి, వైస్ జెల్ల వెంకటేష్, నాయకులు కాసం లక్ష్మారెడ్డి, బాలాజీ నాయక్, మద్ది రాజేష్, మండల ఫాస్టర్ల సంఘం అధ్యక్షులు సుధాకర్, అనుదీప్, పవన్, అబ్రహాం, జోసప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఇనుగుర్తిలో......

ఇనుగర్తి : మండల కేంద్రంలోని చర్చిలో నూతన ఎమ్మెల్యే మురళినాయక్ క్రైస్తవ కుటుంబాలకు ప్రభుత్వం తరుపున దుస్తులను పంపిణీ చేసి, కేక్‌ను కట్‌చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ...తనను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం తాను ఆహోర్నిషలు కృషిచేస్తామన్నారు. తన గెలుపుకోసం కష్టపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాస్లర్లు వీరారెడ్డి, మోహాన్‌రెడ్డి, ఇజ్రాయిల్, అల్వాల, అమరేందర చారీ, బేతూరి, ప్రేమ్‌కుమార్, రెవిన్యు అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లీ సతీష్, జిల్లా నాయకులు బైరు అశోక్‌గౌడ్, కొట్టం మహేందర్‌రెడ్డి, సతీష్, బైరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరులో.........

తొర్రూరు : మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్‌లో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో కేక్ కట్ చేసి, శాంటా క్లాజ్ సందడి చేసి విద్యార్థులు ఉరుతాలుగించారు. విద్యార్థులకు క్రిస్మస్ గిఫ్టలను పాఠశాల యాజమాన్యం అందజేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్, హెచ్‌ఎం ముత్తినేని జయప్రకాష్ మాట్లాడుతూ ఏ మతమైనా మంచితనం, ప్రేమ, దయ, ఉన్నతమైన గుణాల గురించి ఎక్కువగా ప్రస్తావిస్తుందని, ఈ లక్షణాలన్నీ ప్రతి మనిషిలోనూ ఉండాలని బోధిస్తుందన్నారు. తద్వారా లోకమంతా ప్రశాంతంగా, హాయిగా ఉంటుందన్నారు. మనిషి మతం నుంచి అనుక్షణం ఎంత వీలైతే అంత మంచిని ఎరుకతో గ్రహించి తీసుకోవాలన్నారు. ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారస్వామి, ఎల్లా గౌడ్, రాజు, ప్రభాకర్, భానుచందర్, రమేష్, విజయ లక్ష్మి, మంజుల, కల్పన, కోమల, కవిత, శ్రావణి, శోభ, ప్రణీత, సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగరలో........

పెద్దవంగర : మండలకేంద్రంలోని స్థానిక చర్చిలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లస్కర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న క్రిస్మస్ దుస్తులను పంపిణీ చేశారు. క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాస్టర్లు, క్రిస్టియన్ సొదరులతో కలసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఈదురు రాజేశ్వరి, జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి, ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఈదురు ఐలయ్య, పాస్టర్లు డేవిడ్‌రాజు, జాషువా, సుధాకర్, వెంకటరత్నం, సర్పంచ్‌లు జగ్గునాయక్, రాజేందర్, భీమానాయక్, శోభ, రవీందర్, సబితా తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## 25 మందికి వేసక్టమీ ఆపరేషన్లు

తొర్రూరు,డిసెంబర్ 23,ప్రభాతవార్త



సుదీర్ఘకాలం అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం వేసెక్టమీ ఆపరేషన్లు నిర్వహించారు. కేవలం 3 నిమిషాల వ్యవధిలో 25 మంది పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసారు. డిప్యూటీ డీఎంహెచ్ ఓ గుండాల మురళీధర్ మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ (వేసెక్టమీ) చేయించుకోవడానికి పురుషులు వెనుకడుగు వేస్తున్నారన్నారు. అత్యధికంగా మహిళలే (ట్యూబెక్టమీ) చేయించుకుంటునా న్నరన్నారు. వాస్తవానికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ఆడవారి కంటే మగవాళ్లకే చాలా సులువుగా ఉంటుందని తెలిపారు. దీని ద్వారా ఆరోగ్యం లో కాని, దాంపత్య జీవితంలో ఏమీ మార్పులు ఉండవన్నారు. మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ నుండి డాక్టర్ ప్రదీప్ రెడ్డి సర్జరీ నిర్వహించగా డాక్టర్ జ్వలిత పర్యవేక్షణలో ఈ శిబిరాన్ని నిర్వహించారు.

## ఘనంగా పివి వర్ధంతి వేడుకలు

తొర్రూరు,డిసెంబర్ 23,ప్రభాతవార్త

ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశా నిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు 19వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సోమ రాజశేఖర్ మాట్లాడుతూ అనర్గళంగా 17 భాషలు మాట్లాడగలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి బహుబాషా కోవిదుడు అర్ధశాస్త్ర, చరిత్ర, చట్టం, రాజకీయాలు, కళలు లాంటి రంగాలలో పట్టున్న వ్యక్తి ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేష్ 4వ ముఖ్యమంత్రి గా విశేష సేవలందించిన తెలంగాణ ముద్దుబిడ్డ అని కొనియాడారు. ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే 1972లో భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్తను రూపుమాపి దున్నేవాడికే భూమి అని పిలుపునిచ్చారని, పీవీ హాయంలోనే దేశంలోనే మొదటిసారి పేద విద్యార్థులకు గురుకుల విద్యను ప్రారంభించారని, దేవం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని గా పగ్గాలు చేపట్టి దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరణలతో గాడిన పెట్టిన మహా మేధావి, పార్టీకి కష్ట కాలంలో అండగా, అధిష్టానానికి విధేయుడిగా ఉన్నాడని, బాబ్రి మసీదు వివాదం 1991 ఆర్థిక మాంద్యం, మహారాష్ట్ర లో భారీ భూకంపం లాంటి సంఘటనలను సమర్ధవంతంగా ఎదుర్కొన్నన్న వ్యక్తి పివి నరసింహ రావు అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళ మండల అధ్యక్షురాలు బూరుగుల ప్రశాంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాన్ధాడి అచ్చిరెడ్డి, బొమ్మన బోయిన రామ్మూర్తి యాదవ్, గాండ్ల సంజీవ, కర్ర అశోక్ రెడ్డి, సురేందర్, గుంజి నర్సింహులు, కల్లూరి కుషాల్, ముదసాని సురేష్, వినోద్ యాదవ్, మనక్షహర్, ప్రవీణ్, భరత్ కుమార్, జనార్ధన్, శీలం హరిత, తాటికాయల రాణి, మహేశ్వరి, అనిత, యశోద తదితరులు పాల్గొన్నారు.



## దళిత సర్పంచ్‌ని ఐనందుకే ఎమ్మెల్యే అవమాన పర్చారు

ఇనుగుర్తి,డిసెంబర్ 23, ప్రభాతవార్త



నేను దళిత సర్పంచ్‌ను ఐనందుకే మహాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్ అవమాన పర్చారని మండల కేంద్రం ఇనుగుర్తికి చెందిన సర్పంచ్ రామ్మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మండల కేంద్రంలో క్రైస్తవ సహోదరులకు క్రిస్మస్ కానుకుల పంపిణీని స్థానిక ఎమ్మెల్యే మురళినాయక్ తహాశీల్దార్ కార్యాలయంలో పంపిణీ చేయనున్నారని, మా పంచాయతీ కార్యదర్శి ముందస్తుగా నాకు సమాచారం అందించారని, ఈ క్రమంలో ఎమ్మెల్యే వస్తున్నందున జిపి సిబ్బందితో సున్నం పోయించి, టేబుల్స్ వేయించి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కానీ ఈలోగా ఆకస్మాత్తుగా తాను ఏర్పాటు చేసిన తహాశీల్దార్ కార్యాలయం వద్ద కాకుండా, నెక్కొండ రోడ్డులోని చర్చువద్దకు నాకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండానే ప్రోగ్రామంను మార్చారన్నారు. ఇదే కాకుండా మొదటి సారిగా మండలానికి వచ్చిన సందర్భంగా ఎదురుగా కన్పిస్తున్న రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహేబ్ అంబేడ్కర్ విగ్రహానికి కనీసం దండకూడ వేయకుండా అవమానపర్చారని, తాను దళితున్ని ఐనందుకు ఈ విదంగా అవమానపర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు సమాచారం ఇవ్వకుండా అధికారిక కార్యక్రమం నిర్వహించిన తహాశీల్దార్ సంబందిత అధికారులపై చట్టరీత్య చర్యలు తీసుకొవాలని జిల్లా కలెక్టర్‌కు పత్రిక ద్వార తెలుపుతున్నామన్నారు.

## ముందస్తు క్రిస్మస్ వేడుకలు

తరిగొప్పుల, డిసెంబరు 23 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని మరియపురం సెయింట్ ఆన్‌స పాఠశాలలో ప్రిన్సిపాల్ సిస్టర్ సునీత, సిస్టర్ భారతి అధ్యక్షతన ముందస్తు క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు క్రిస్మస్ తాత తదితర వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫాదరన అల్లం ఇన్నారెడ్డి హాజరై మాట్లాడుతూ యేసుక్రీస్తు కారణ జన్ముడని, ఆయన పుట్టుక, జీవితం గురించి పిల్లలకు వివరించి క్రీస్తు మార్గంలో ఇతరులను క్షమించి పొరుగు వారిని ప్రేమించాలని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, భాస్కర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ రైతుకు ప్రశంస పత్రం

పెద్దవంగర,డిసెంబర్23,ప్రభాతవార్త

జాతీయ రైతుదినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో దుంపల వెంకట్రామయ్య రైతు క్షేత్రానికి మండల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సిరి శ్రీనివాస్, డిస్టిక్ కోఆర్డినేటర్ దామెర సురేష్‌లు వెళ్లి రైతుక్షేత్రంలో పండించే సమీకృత వ్యవసాయ విధానాలను పరిశీలించి పాడిపంటలు, కోళ్ల పెంపకం, చాపల పెంపకం చేపట్టినందుకు ఆకర్షితులై ఉత్తమ సేవలు అందించినందుకు గాను వారికి ఉత్తమ అవార్డు అందజేశారు.

## టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన ఝాన్సీరెడ్డి

పాలకుర్తి, డిసెంబరు 23 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలోని జడ్పీ పాఠశాలలో చుక్కారామయ్య ఫౌండేషన్, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పంపిణీ చేశారు. విద్యార్థుల భవిష్యత్‌కు పదవ తరగతి పునాది అని, రానున్న రోజుల్లో ప్రణాళికా యుతంగా చదివి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని, అందుకు విద్యార్థులందరూ కృషిచేయాలని మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు, విద్యాప్రధాత, ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి నిరంతరం కృషిచేస్తున్న సామాజిక విద్యావేత్త గంటా రవీందర్ అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 75సెట్ల ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను చుక్కా రామయ్య ఫౌండేషన్ అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ సంయుక్త సహకారంతో విద్యార్థులకు అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

**కేసముద్రం, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మానుకోట ఎమ్మెల్యే డాక్టరన మురళీనాయక్ కేసముద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి సతీసమేతంగా వెళ్లి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మురళీనాయక్ శనివారం తన మండల పర్యటనలో భాగంగా పట్టణంలోని అమీనాపురం ప్రాంతంలో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయంలో కొలువుదీరి ఉన్న భూనీలా సమేత వేంకటేశ్వరస్వామిని ఉత్తర ద్వారా దర్శనం ద్వారా ఎమ్మెల్యే దంపుతులు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకుల ఆశీర్వచనాలు పొందారు. అనంతరం విలేజి కేసముద్రంలోని బొడ్రాయి వద్ద నిర్వహించిన తిరుగువారం పండుగలో పాల్గొని గ్రామదేవతలకు జలాభిషేకం నిర్వహించారు. గ్రామంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి కూడా వెళ్లిన ఎమ్మెల్యే సతీ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంకట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, ఎంపిటిసి అంబటి లక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు ఓలం మురళి, పరమేశ్వర్, యాకుబ్‌రెడ్డి, వెంకట్రామనర్సయ్య, దేవేందర్, కృష్ణమూర్తి, రాజు, దస్రునాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, సర్పంచ్‌లు గంట సంజీవరెడ్డి, భట్టు శ్రీనివాస్, సాంబయ్య, పలువురు ఆ పార్టీ నాయకులు ఉన్నారు.



**క్రిస్మస్ కానుకల అందజేత..**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక రైతువేదిక భవనంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన క్రిస్టియన్ కుటుంబాల వారికి రాష్ట్ర ప్రభుత్వ కానుకగా నూతన వస్త్రాలను ఎమ్మెల్యే మురళీనాయక్ అందజేసారు. అందరికీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టియన్ సోదరులు పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు.

## ఆలయాల్లో భక్తుల సందడి



**గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక దేవాలయాల్లో శనివారం భక్తుల సందడి నెలకొంది. పవిత్ర మార్గశిర మాసంలో మార్గళి వేళ వచ్చే వైకుంఠ ఏకాదశి రోజు భక్తులు దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పండుగ సందర్భంగా అన్ని ఆలయాల్లో దేవతల దర్శనం ఉత్తర ద్వారం ద్వారా కల్పిస్తారు. ఆలయ అర్చకులు అందుకు తగిన ఏర్పాట్లు చేసి ఉంచుతారు. పండగ సందర్భంగా గూడూరులోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయం, శివాలయాల్లో శనివారం తెల్లవారుజాము నుండే భక్తులు అటు శ్రీమన్నారాయణుడి దర్శనం, ఇటు శివపార్వతుల దర్శనం కొరకు క్యూ కట్టారు. లక్ష్మీనారాయణస్వామి ఆలయంలోని మధ్య భాగంలో స్వామి వారి ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. అదే విధంగా శివాలయంలో విగ్రహాల రూపంలో ఉన్న శివపార్వతులను కూడా ఉత్తర ద్వారం ద్వారానే భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో అర్చకులు వేణుగోపాలాచార్యులు వచ్చిన భక్తుల గోత్రనామాలతో స్వామివారి అష్టోత్తర పూజలు చేసారు. సంవత్సరమెల్లా వచ్చే 24 ఏకాదశి తిథుల్లో ధనుర్మాసంలో వచ్చే వైకుంఠ ఏకాదశి విశిష్టమైనదని, ఆరోజు స్వామి వారిని దర్శించుకొని పూజించుకుంటే అన్ని ఏకాదశి తిథుల్లో పూజలు చేసిన ఫలితం భక్తులకు దక్కుతుందని పండితులు చెపుతారు. ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం తర్వాత భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేసారు.

## విప్లవ పార్టీల ఐక్యత మహాసభలకు తరలిరండి

**కొత్తగూడ డిసెంబర్ 23 ప్రభాతవార్త**

విప్లవ పార్టీల ఐక్యత మహాసభలకు ఖమ్మం జిల్లా కు తరలిరవాలని సిపిఐఎంఎల్ ప్రజాపందా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి కోరారు. శనివారం మండల కేంద్రం లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలపై పెరిగిన సామ్రాజ్య వాదం, పెట్టుబడిదారి దోపిడిపై పోరాడే శక్తులు బలహీనంగా ఉన్నాయని దానిని ఆధిగమించ డానికి మూడు విప్లవ పార్టీలు ఐక్యం కానున్నాయని, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా, సిపిఐ ఎంఎల్ రెవెల్యూషనరీ, పిసిసి సిపిఐ ఎంఎల్ సంస్థలు దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలలో పని చేస్తున్నాయని అన్నారు. భారతదేశ అభివృద్ధి చెందుతున్న పెట్టుబడిదారి దేశంగా మారిందని భావించిన ఈ మూడు సంస్థలు మార్చి 2,3,4 తేదీలలో ఐక్యం కానున్నాయని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన రహస్య ఎజెండా అఖండ భారత్ స్థాపన కోసం నరహంతక హిట్లర్ ఫాసిస్టు ఎజెండాను తీసుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ల్యాదల్ల రాజు, గొంది సమ్మయ్య, కంగాల పాపయ్య, ముద్దరిబోయిన కొమ్మాలు, మాజీ ఎంపీటీసీ కల్తి ఎర్రక్క, పిడిఎస్యూ రాష్ట్ర నాయకులు అల్వాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఔదార్యం



**గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

పిల్లలకు పాఠాలు భోధించే ఉపాధ్యాయులు కొన్ని ప్రత్యేక సందర్భాల్లో తమ మానవత్వాన్ని చాటుకుంటున్న సంఘటనలు పలు సందర్భాల్లో చూస్తున్నాం...అవసరమున్న విద్యార్థులకు వస్తు రూపేణా, ధన రూపేణా కూడా తమ వంతు సాయాన్ని అందజేస్తూ తమ ఔదర్యాన్ని చాటుకుంటుంటారు. ఇలాంటి సంఘటనే మండలంలోని రాజనపల్లి ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. ఆ పాఠశాలలో చదువుకుంటున్న 7వ తరగతి విద్యార్థిని శ్వాసకోశ సంబంధ వ్యాధితో భాధపడుతున్న క్రమంలో అదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు జి సురేష్ ఆమె చికిత్సకు ఉపయోగపడే పరికరం నెబ్యులైజర్‌ను శనివారం రోజు పాఠశాలలో అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. విద్యార్థుల పట్ల ప్రేమను ప్రదర్శిస్తున్న సదరు ఉపాధ్యాయుడిని గ్రామస్తులు అభినందించారు.

## సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**కేసముద్రం, డిసెంబర్ 23, ప్రభాతవార్త**




ఈనెల 26న నిర్వహించే సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆపార్టీ మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శి చొప్పరి శేఖర్, మంద భాస్కర్‌లు కోరారు. మండల కేంద్రంలోని ధర్మన్న భవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం అనేక త్యాగాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని, దున్నేవాడికే భూమి దక్కాలనే నినాదంతో లక్షలాది మంది నిరుపేదలకు భూములు పంపిణి చేసిన ఘనత సిపిఐ పార్టీకి ఉందని అన్నారు. దోపిడి వ్యవస్థను అంతం చేసి సమసమాజ స్థాపనే లక్ష్యంగా ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తున్నదన్నారు. నిరుపేద, బడుగు, బలహీన వర్గాలను కేంద్ర ప్రభుత్వం నిలువు దోపిడి చేస్తున్నదని ఆరోపించారు. పార్లమెంట్ సమావేశాల్లో విపక్ష ఎంపిలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త తన ఇంటిపై సిపిఐ జెండాను ఎగురవేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు కాసు సాయిచరణ్, దాసరి లింగస్వామి, చొప్పరి శరత్ పాల్గొన్నారు.




## చికిత్స పొందుతున్న మహేందర్‌కు ఎమ్మెల్యే పరామర్శ

**గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త**



గూడూరు మండల కేంద్రంలో ఈనెల 22 రాత్రి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హన్మకొండలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని గాజులగట్టు గ్రామానికి చెందిన గోపగాని మహేందర్‌ను మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ శనివారం పరామర్శించారు. పట్టణంలోని నర్సంపేట రోడ్డులోని పెట్రోల్‌బంక్ సమీపంలో జాతీయ రహదారిపై ఓ ద్విచక్రవాహనం ఢీకొట్టిన సంఘటనలో మహేందర్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. కాగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ద్వారా సంఘటన గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే మురళీనాయక్ సతీ సమేతంగా హన్మకొండలోని ఆసుపత్రికి చేరుకొని ఐసియులో బెడ్‌పై చికిత్స పొందుతున్న మహేందర్‌ను పరిశీలించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. మహేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట ఆయన సతీమణి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమామురళీనాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, మాదవపెద్ది ప్రదీప్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, అర్రెం వీరస్వామి, కొమాండ్ల రమణారెడ్డి, హెచ్చు శివకృష్ణ తదితరులు ఉన్నారు.

## ధరఖాస్తు చేసుకున్న వారందరికీ దళితబంధు ఇవ్వాలి

**కొత్తగూడ డిసెంబర్ 23 ప్రభాతవార్త**



రెండవ విడత దళిత బంధు అన్‌లైన్ చెసుకున్న కొత్తగూడ మండలంలోని 99 మంది లబ్ధిదారులకు ఆ పథకం కింద ఆర్థికసాయం ఇప్పించాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు కు శనివారం దళితులు వినతి పత్రాన్ని అందించారు. ధరఖాస్తుదారులు మాట్లాడుతూ మండల నుండి 99 మంది దళితులు దళితబంధు కొరకు ధరఖాస్తు చేసుకోగా జిల్లా కలెక్టర్ తమను ఈ పథకం ద్వారా ఆర్థికసాయమందించేందుకు ఎంపిక చేసారని, లబ్ధిదారుల జాబితాను విడుదల చేయగా తమకు మండల పరిషత్ కార్యాలయం నుండి తమకు సమాచారం ఇవ్వడం జరిగిందని అన్నారు. గ్రామ పంచాయితీ కార్యదర్శులు అధికారికంగా మా యెక్క ఒరొజినల్ సర్టిఫికెట్స్ క్షుణంగా పరిశీలించి జీరాక్స్ కాపీలు తీసుకొని వాటిని పరిశీలించి కార్యాలయంలో అందజేసారని తెలిపారు. దానిని ఆన్‌లైన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు కూడా మండల పరిషత్ కార్యాలయం నుండి సమర్పించారని, అంతలోనే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడం మూలంగా తాత్కలికంగా ఈ ప్రక్రియను నిలిపివేసారని, ఇప్పుడు ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే దళితబంధు అమలు చేయాలని ధరఖాస్తుదారులు విజ్ఞప్తి చేసారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కొత్తగూడ డిసెంబర్ 23 ప్రభాతవార్త**



కొత్తగూడ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ రమాదేవి, ఎంపీ డీవో వెంకటేశ్వర్లు చేతుల మీదుగా క్రిస్మస్ భక్తులకు దుస్తులు అంద జేశారు. అనంతరం ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, జెడ్పీటీసీ పుల్స ం పుష్పలత శ్రీనివాస్ ల చేతులతో యేసుక్రిస్తు జన్మదిన కేక్ ను కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. క్రిస్టియన్ భక్తులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయ రైతులుగా పేరొందాలి

మొదటి పేజి తరువాయి :

దీర్ఘకాలిక ప్రయో జనాలను దృష్టిలో పెట్టుకొని భూసారాన్ని పరిక్షిస్తూ వ్యవసాయంతో స్థిరాదాయం కలిగించే పంటలను పండించి ఆర్థికాభివృద్ధి చెందాలని ఆకాం క్షించారు. ఆత్మవిశ్వాసంతో అధిక దిగు బడులు సాదిస్తూ స్థిరాదాయం పొందే ప్రతి ఒక్క రైతును ప్రోత్స హిస్తున్న ఆదర్శరైతులకు రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భూమి తన శక్తిని కోల్పోకుండా భూసారాన్ని పరిరక్షించే బాధ్యత కూడా రైతుపైనే ఉందన్నారు. ఎరువుల విని యోగంతో జిల్లా ప్రథమస్థానంలో ఉన్నప్పటికీ మిర్చి పంటకు అధికంగా మందులు వినియో గిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. డాక్టర్ స్వామినాధన్ సిఫార్సుల ఆధారంగా రైతు ఆదాయం కొరకు పెట్టుబడిలో 50శాతం ప్రభుత్వాలు భరించినప్పుడే రైతు నిలదొక్కు



కుంటాడని అన్నారు. వ్యవసాయ సేద్యంపై ఆసక్తి తగ్గుతుందని ఎరువుల వాడకం తగ్గించాల్సిన అవసరం ఉందని ప్రణాళిక పరంగా ఎరువులను తగ్గిస్తూ సేంద్రియ ఎరువుగా మార్చాలన్నదే తమ ప్రధాన ఉద్దేశం అన్నారు. జిల్లాలో నేటికి ఎరువుల కొరత లేదని ఇది జిల్లా యంత్రాంగాన్ని అభినందించాల్సిన విషయం అన్నారు. ఎరువులతో వ్యవసాయం చేపడుతూ శాస్త్రవేత్త సలహాలతో సూచనలతో ఆర్థికంగా రైతు నిలదొక్కుకోవాలన్నదే ప్రధాన ఉద్దేశం అన్నారు. అనంతరం రైతులను సన్మానించి రైతుల కోసం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను కలెక్టర్ తిలకించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవిరెడ్డి, నరేంద్ర స్వరూప్, పద్మనాభరావు, కృష్ణారెడ్డి, జయశ్రీ, హరీష్, మోహన్, శాస్త్రవేత్త మాలతి, వ్యవసాయ అధికారి లక్ష్మినారాయణ, ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, పశుసంవర్ధకశాఖ అధికారి సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశా నిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి పివి

**- హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని**

ప్రభాతవార్త- సుబేదారి:

ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశా నిర్దేశం చేసిన ప్రజ్ఞాశాలి, బహుముఖ ఆర్థికవేత్త, బహు బాష కోవిదుడు, దివంగత మాజీ ప్రధాని, తెలుగు జాతి ముద్దుబిడ్డ పీ.వీ నరసింహరావు వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఆయన చిత్రపటానికి, హనుమ కొండ బస్టాండ్ కూడలిలో ఉన్న కాంస్య విగ్రహానికి పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ అనర్గళంగా 17 బాషలు మాట్లాడగలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి కోవిధుడు, అర్ధశాస్త్రం, చరిత్ర, చట్టం, రాజకీయాలు, కళలు లాంటి రంగాలలో పట్టున్న వ్యక్తి ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ 4వ ముఖ్యమంత్రిగా విశేష సేవలందించిన తెలంగాణ ముద్దుబిడ్డ అన్నారు. ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడే 1972లో భూసంస్క రణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్థను రూపుమాపి దున్నేవాడికే భూమి అని పిలుపు నిచ్చారు. పార్టీ కష్టకాలంలో ఉండగా, అది స్థానానికి విధే యుడిగా ఉంటూ, బాబ్రి మసీదు వివాదం 1991 ఆర్థిక మాంధ్యం, మహారాష్ట్రాలో భారీ భూకంపం



లాంటి సంఘటనలను సమర్ధ వంతంగా ఎదుర్కొన్న వ్యక్తి పీవీ.నరసింహరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్‌యాదవ్, సయ్యద్ విజయ శ్రీరజాలి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరల, జిల్లా ఐఎస్‌టీయూసీ చైర్మన్ కూర వెంకట్, జిల్లా ఒబిసి డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయ కులు తౌటం రవీందర్, రూపిరెడ్డి సాయిరెడ్డి, తౌటిరెడ్డి రవీందర్‌రెడ్డి, నాయిని లక్ష్మారెడ్డి, బొంత సారంగం, కట్ట రఘుపాల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఏ.శివాజీ, ఎస్.కుమార్‌యాదవ్, గాండ్ల స్రవంతి, తాళ్లపెల్లి సుధాకర్, మహమ్మద్ జాఫర్, అన్నేశ్వరరావు, ఎస్.రవిప్రసాద్, కొండా నాగరాజు, వల్లెపు రమేష్, శ్రీధర్‌యాదవ్, బంక సతీష్‌యాదవ్, నాయకులు తాళ్లపెల్లి మేరి, మల్లారెడ్డి, బండారు మురళి, మాడిశెట్టి సతీష్, నికున్జన్, అఫ్జల్, ముప్పిడి శ్రవణ్, కే.సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూసంస్కరణతో దేశ అభివృద్ధికి నాంది

మొదటి పేజి తరువాయి :

జడ్పి చైర్మన్ సుధీర్, మాజ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సిపిఐ నాయకులు చాడ వెంకటరెడ్డి హాజరై విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. బహుభాసా కోవిదులు పివీ గ్రామస్థాయి నుంచి రాజకీయంగా స్వయంకృషితో ఎదిగి దేశ రాజకీయాల్లో కీలకపాత్ర వహించి భూ సంస్కరణ ప్రవేశపెట్టి పేదలకు భూములను పంచి దేశ అభివృద్ధికి పాటు పడ్డారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు గ్రామీ ణ అభివృద్ధి కోసం 32వేల కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టి అభివృద్ధికి దోహద పడ్డారని కొని యాడారు. గ్రామీణ స్థాయిలో ప్రతి ప్రజలకు నాణ్యమైన విద్య





అందించడం కోసం నవోదయ పాఠశాలను ప్రవేశపె ట్టారని అన్నారు. ఎలుకతుర్తి నుండి రామయంపేట్ నేషనల్ రోడ్డుకు పివి నామకరణానికి కృషి చేస్తా రని అన్నారు. టీవీ జీవిత చరిత్ర పాఠ్యా ంశంగా ప్రవేశపెట్టి భావితరాలకు దిక్సూచిగా తోడ్పడు తుందని అన్నారు. వంగరలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను రాజకీయా లకతీతంగా అందరి సహకా రంతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమ కొండ అద నపు కలెక్టర్ మహేందర్, ఎంపీపీ జక్కుల అనిత, రమేష్, పివి మదన్మోహన్, గ్రామ సర్పంచ్ ఆలూరు రజిత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి, డిసెంబర్23, ప్రభాతవార్త

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు కోరారు. మండలంలోని ఆజంనగర్ గ్రామంలో శనివారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ ఏ రైతు కూడా తన పంటని కనీసం మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేకుండా దళారుల మధ్య వర్తిత్వం లేకుండా రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యంను అమ్మాలని కోరారు. కొనుగోలు కేంద్రా లకు వచ్చే రైతులు ఇబ్బం దులు పడ కుండా



అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు సుంకరి రాంచంద్రయ్య, నాయకులు తోట రంజిత్, మహేష్, బామండ్లపల్లి అశోక్, రాకేష్, శరత్ పాల్గొన్నారు.

## యువత విద్యతో పాటు ఆటపాటలలో ప్రావీణ్యం చూపాలి

మహబూబాబాద్,డిసెంబర్23,ప్రభాతవార్త



యువత విద్యతో పాటు ఆటపాటలలో ప్రావీణ్యం చూపించాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ యువత ఇష్టపడి విద్యను అభ్యసించాలని, కళాశాల నుండే కోరుకున్న లక్ష్యం సాదించేందుకు దిశా నిర్ధేశం జరుగాలని ప్రణాళిక పరంగా లక్ష్యాన్ని సిద్దం చేసుకొని ఉన్నత విద్యపై దృష్టి సారించాలన్నారు. యువత ఆటపాటలతో కూడిన విద్యను అభ్యసించినట్లైయితే ఆశించిన స్థానాన్ని చేరుకోగలుగుతారని అన్నారు. స్వామి వివేకానంద తక్కువకాలమే జీవించినా యువతలో కలకాలం నిలిచి ఉండేలా స్ఫూర్తిని నింపారని అన్నారు. విద్యార్థులు ఎవరు తక్కువ కాదని ఎవరి ప్రతిభా పాఠవాలు వారికి కావని ఒకరితో ఒకరు పోల్చుకోరాదని ప్రగతి సాదించాలని సూచించారు. అనంతరం యువజన ఉత్సవాలలో పాల్గొన్న అధికారులకు మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సదానందం, ఇంటర్మిడియెట్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాసరావు, నలంద, వికాస్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మినిక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

ప్రభాతవార్త- బాలసముద్రం:



తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం క్రిస్టమస్ కానుకగా బట్టల పంపిణి కార్యక్ర మంలో అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రభు ఆశీర్వాదం వల్ల నేను మీ ముందు మంత్రిగా నిలబడ్డాను. మీకు ఏ ప్రభుత్వం కావాలో ఆ ప్రభుత్వం ఎన్ను కున్నారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మీ అందరి బాధ్యత నాధి అన్నారు. తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడం నా బాధ్య అన్నారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. మా ప్రభుత్వంలో ఎలాంటి ఆర్భాటాలు, నియంతృత్వ పోకడలు ఉండవన్నారు. ప్రజలు నిర్భంధ ప్రభుత్వము నుండి స్వేచ్ఛ ప్రభుత్వంలోకి వచ్చారు.

## వల్మిడి దేవాలయంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రత్యేకపూజలు

పాలకుర్తి, డిసెంబరు 23 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రం వల్మిడి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే యశస్వి నిరెడ్డి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## వైభవంగా ముక్కోటి ఏకాదశి

- ముక్కోటితో వైష్ణవాలయాల్లో ఉత్తరద్వార దర్శనం
- భారీగా తరలివచ్చి దర్శించుకున్న భక్తులు

పరకాల, డిసెంబర్ 23, ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని పట్టణంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో అత్యంత వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ, అర్చనలు, పూజలు నిర్వహించారు. ఏకాదశి సందర్భంగా ఆలయంలో వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

**-వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనం..**

వెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. స్వామివారు ఉత్తర ద్వారాం గుండా భక్తులకు దర్శనమించారు.

**ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్న కౌన్సిలర్లు..**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా మున్సిపల్ 7, 12, 14 కౌన్సిలర్ నల్లెల జ్యోతి అనిల్‌కుమార్, మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్, బండి రాణి సదానందం, సతీసమేతంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి శ్రీనివాసచార్యులు దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు పట్టణ ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. పట్టణ ఇలవేల్పు చెన్నకేశ్వరస్వామి వారిని దర్శించుకుంటే అన్ని శుభాలో జరుగుతాయని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి



రేగొండ, డిసెంబర్ 23, ప్రభాతవార్త

రేగొండ ఉమ్మడి మండలం బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి వావిలాల రమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగ్గయ్యపేట గ్రామానికి చెందిన వావిలాల రమేష్ శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తానని అన్నారు. కొత్త, పాత అనే వర్గాలు లేకుండా కలిసి పార్టీ కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేయాలని అన్నారు. వారివెంట కాంగ్రెస్ నాయకులు పొట్ల నగేష్, బోయిని వినోద్, జూపాక అశోక్ తదితరులు ఉన్నారు.

## మానవ వనరుల విభాగంలో సుమలతకు డాక్టరేట్



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :

కేయూ మానవ వనరుల విభాగంలో జి.సుమలతకు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ సుమలత "వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ఇన్ సెలెక్ట్ మల్టీ నేషనల్ కార్పోరేషన్ ఆఫ్ హైదరాబాద్ ఎ స్టడీ ఆఫ్ ఉమెన్ ఎగ్జిక్యూటీవ్స్" అనే సిద్ధాంత గ్రంథాన్ని ఆచార్య టి.యాదగిరిరావు పర్యవేక్షణలో పూర్తిచేశారు. డాక్టర్ సుమలతను విద్యార్థులు స్కాలర్లు, అధ్యాపకులు అభినందించారు.

## ప్రభుత్వ పాలన విభాగంలో గంగాధర్‌కు డాక్టరేట్



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :

కేయూ ప్రభుత్వ పాలన విభాగంలో యు.గంగాధర్‌కు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ గంగాధర్ "అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ ఇన్ తెలంగాణ ఎ స్టడీ ఆఫ్ ఆదిలాబాద్ డిస్ట్రిక్ట్" అనే సిద్ధాంత గ్రంథాన్ని రిటైర్డు ప్రొ.పి.నరసింహారావు పర్యవేక్షణలో పూర్తిచేశారు. డాక్టర్ గంగాధర్‌ను విద్యార్థులు స్కాలర్లు అధ్యాపకులు అభినందించారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలో 11మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :

డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో శనివారం 11మందిని మాల్ ప్రాక్టీస్ కింద బుక్ చేసినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం.తిరుమల దేవి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో పదిమంది, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒకరు ఉన్నట్లు తెలిపారు.

## ఇద్దరు బిఆర్ఎస్ నాయకులపై రౌడీషీటర్ ఓపెన్

మహాముత్తారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

మహాముత్తారం మండలానికి చెందిన ఇద్దరు బిఆర్ఎస్ నాయకులపై రౌడీషీటర్‌ను ఓపెన్ చేసినట్లు మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి శనివారం ఫోన్ ద్వారా తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బక్కారావు -పద్మలపై జరిగిన దాడిలో భాగంగా మాజీ జడ్పీటీసీ, మహాముత్తారం సర్పంచ్ మండల లత భర్త మండల రాజిరెడ్డి, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డిల గత చరిత్రలను విచారణ చేపట్టి రౌడీషీటర్‌ను ఓపెన్ చేసినట్లు ఎస్ఐ సుధాకర్ దాసరి తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ..మండలంలో ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలు చేపడితే ఉపేక్షించేది లేదన్నారు. చట్టం ఎవరికీ అతీతం కాదని ఎంతటి వారినైనా సరే చూస్తు ఊరుకునేది లేదన్నారు. కావున మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే చట్ట ప్రకారం కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు.

## ఏసుక్రీస్తును అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

-మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు

-మహాముత్తారం మండల కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

మహాముత్తారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

క్రిస్మస్ పండగ సందర్భంగా సోమ, మంగళవారాలు సెలవులు ఉన్న నేపథ్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ముందస్తుగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు కేక్ కట్ చేసి సిబ్బందికి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా యంపిడిఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ..కుల మత బేధం లేకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలని, ఏసుక్రీస్తును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాస రావు, ఏపిఓ మోరె కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, టెక్నికల్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ



గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త

వార్షిక తనిఖీలో భాగంగా గూడూరు పోలీస్‌స్టేషన్‌ను మానుకోట డిఎస్పీ సత్యనారాయణ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు. కేసులకు సంబంధించిన వివరాలను సిఐ ఫణిధర్, ఎస్ఐ రాణాప్రతాప్‌లను అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణపై చేపట్టాల్సిన చర్యలపై ఈ అధికారులకు పలు సూచనలు జారీ చేసారు. పోలీస్‌స్టేషన్ నిర్వహణపై తనిఖీ చేసారు. సిబ్బందితో మాట్లాడి వారికి సంబంధించిన పరికరాలను పరిశీలించారు. శాంతి భద్రతల పరిరక్షణ పట్ల అప్రమత్తంగా ఉండాలని, కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం మినీక్రిస్మస్ ఉత్సవాల కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య కేక్ కట్‌చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు మానవ సంక్షేమం కోసం నిరంతరం పాటుపడినాడని, సత్యాన్వేషణకు క్రీస్తు బోధనలు సమాజానికి ఎంతో మార్గదర్శకంగా ఉంటాయన్నారు. అతడు తన జీవితంలో ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకున్నాడని, తనలాంటి జీవితాన్ని సమాజం అనుభవించకూడదని అందరూ సుఖంగా సంతోషంగా ఉండాలని క్రీస్తు బోధనలు ప్రపంచానికి చాటి చెప్పాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మినీ క్రిస్టమస్ వేడుకలు

నల్లబెల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

శనివారం మండల కేంద్రంలోని కారుణ్యజ్యోతి ఇంగ్లీషుమీడియా హైస్కూల్‌లో మినీక్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరుపుకొని కేక్ కట్‌చేయడంతో పాటు మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని నారక్కపేట గ్రామంలో కపెర్నహోముబాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో పాస్టర్లు పేద క్రైస్తవులకు బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాస్టర్లు ఆర్.కొమురయ్య, ఆనంద్‌రాజ్, మనోహర్, రూబేన్, ధనుంజయ, సీయోన్, సామ్‌సోన్, పాల్‌తో పాటు పాఠశాల కరస్పాండెంట్ మరియాదాస్, ప్రిన్సిపాల్ మేరి ఉషారాణి, సిబ్బంది కుమారస్వామి, సాంబమూర్తి, రాజేందర్, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీవీ నర్సింహారావు వర్ధంతి వేడుకలు



నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త

పట్టణంలో పీవీ నర్సింహారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లక్నెపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడరు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, పార్టీ అధ్యక్షుడు ఐలోని అశోక్, కత్తిరాజు, ఇట్టబోయిన వెంకటయ్య, పుర్రంకి వెంకటేశ్వర్లు, గొడిశాల సురేష్, వార్డు మెంబర్ బారపాక నవీన్, మద్ద సురేష్, గొట్టెపర్తి రమేష్, వార్డు మెంబర్ గాదెం రాజ్‌కుమార్, పత్తి సమ్మయ్య, నరేష్, జొన్నలగడ్డ సుబ్బారావు, కరిజల రమేష్, కొత్తగట్టు బిక్షపతి, రాజులపాటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామలింగేశ్వరాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు



నెక్కొండ, డిసెంబర్ 23, ప్రభాతవార్త

నెక్కొండలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఆలయంలో కొలువు దీరిన లక్ష్మి నరసింహ సమేత సీతారామ చంద్రస్వామి ఉత్సవ మూర్తులకు విశేష పూజలు నిర్వహించి ఉత్తర ద్వారా దర్శనంతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన స్వామివార్లను దర్శించి భక్తులు గోత్రనామార్చనలు చేయించుకున్నారు. దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించారు. ఆలయ అర్చకులు బివియన్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు సాగాయి. ఉత్తర ద్వారా దర్శన ఏర్పాట్లతో శ్రీరామలింగేశ్వరసేవాసమితి సభ్యుడు డింగరి శేష పవన్‌కుమార్, బూరుపల్లి శ్రావణ్‌శాస్త్రీ, కాను మల్లికార్జున్‌రెడ్డి అనురాధ దంపతులు, మార్త రాజు, రాఘవేంద్రులు, పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

గణపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

మండలంలో వైకుంఠ ఏకాదశి పూజలను ఆలయాలలో ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని రామాలయంలో అర్చకులు దుర్వాసచార్యులు, శ్రీనివాస చార్యులు శ్రీదక్షిణముగా ఆంజనేయ స్వామి దేవాలయంలో వేణుగోపాల చార్యులు, కోటగుళ్లలో అర్చకులు నరేష్, చెల్పూర్, బుద్ధారం గ్రామాలలోని ఆలయాలలో వైకుంఠ ఏకాదశి పూజలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలిఆరవడంతో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## క్రిస్మస్ కానుకలను అందజేసిన ఎంపిపి

గంగారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

క్రిస్టస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ద్వారా వచ్చిన పండుగ కానుకలను ఎంపిపి సువర్ణపాక సరోజన, జెడ్పీటీసి ఈసం రమలు మండలంలోని క్రిస్టియన్ కుటుంబాల వారికి అందజేసారు. ఈమేరకు శనివారం గంగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ కానుకలుగా వచ్చిన నూతన వస్త్రాలను 65 మందికి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాము, డిటి సద్దు, వైస్‌ఎంపిపి వీరభద్ర, సర్పంచ్ చింత సారక్క పాల్గొన్నారు.